



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 23, జూలై, 2025



## లాభసాటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలి...

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం బ్యూరో/రఘునాథపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రఘునాథపాలెం మండలం పరికలబోడు తండా గ్రామంలో బుధవారం మంత్రి పర్యటించి, 3 కోట్ల రూపాయలతో పరికలబోడు తండా నుండి రఘునాథపాలెం చింతగుర్తి జి.పి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మల్లేపల్లి క్రాస్ రోడ్ నుంచి పరికలబోడు, కొర్లపూడి క్రాస్ రోడ్డు నుంచి కొర్లపూడి తండా వరకు రోడ్ల నిర్మాణ పనులను నెలన్నర రోజులలో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

వివరాలు 2లో..

- గుడిసెల్లో ఉండే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ప్రతి చెరువులో వేసవి కాలంలో కూడా నీళ్ళు నింపుతాం
- అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు రఘునాథపాలెం మండలంలో ఏర్పాటు
- రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

## ప్రపంచం గర్వించదగ్గ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ రూపొందించాలి



- మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయి ఎర్త్ యూనివర్సిటీ నిర్మాణం
- ఆగస్టులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం
- ఈ విద్యా సంవత్సరం నుండి యూజీ, పీజీ కోర్సులు ప్రారంభం..
- జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లే చారిత్రాత్మక అడుగు..
- ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** ప్రపంచంలో గర్వించదగ్గ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేతశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పాల్వంచలో బుధవారం యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి సంబంధించి నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

## మహిళల చిరునవ్వులతో ప్రభుత్వం మనుగడ



- మహాలక్ష్మి పథకంతో మహిళలకు స్వేచ్ఛ. భరోసా
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

4లో

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** స్వాతంత్రం వచ్చి ఏళ్లు గడుస్తున్నా.. గ్రామాలలో ప్రధాన సమస్యలు కనీస వసతులు లేని చోట బిక్కు బిక్కుమంటు ప్రజలు నివాసం వర్షాకాలం వచ్చిందంటే వాగులు వంకలు పొంగి రాకపోకలు నిలిచిపోతాయి. ప్రజలు ఆసుపత్రులకు వెళ్లాలంటే నరకయాతన అనుభవించాల్సి వస్తుంది. ఆదివాసి గిరిజనుల బతుకులు దుర్మార్గమవుతున్నాయని ప్రజా ప్రతినిధులకు అధికారులకు సమస్యలు మొరపెట్టుకున్న అంతే సంగతులు.. నేటికీ ప్రభుత్వాలు పాలకులు మారిన గ్రామాల అభివృద్ధి శూన్యం..

- వర్షాలతో రాకపోకలకు అంతరాయం
- జల్లేరు వాగు పై వంతెన పూర్తయ్యేది ఎన్నడో
- ఆదివాసి గిరిజనుల కష్టాలు తీర్చాలని గ్రామస్తులు వేడుకోలు

2లో

## అడవి బిడ్డల.. అరణ్య రోదన



# లాభసాటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలి...





మొదటి పేజీ తరువాయి

గుడిసెలలో నివసిస్తున్న నిరుపేదల ఫోటో తీసుకుని వస్తే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని అన్నారు. రేషన్ కార్డులు పేదలకు అందేలా చూడాలని మంత్రి తెలిపారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు అడిగితే తప్పనిసరిగా మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. గతం నుంచి తనకు ఈ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. గత ఖమ్మం అర్బన్ ప్రాంతాన్ని రఘునాథపాలెం మండలం ప్రత్యేకంగా తాను ఏర్పాటు చేశానని, 33 చెరువులకు ఎత్తిపోతల పథకం నుంచి నీరు తీసుకుని వచ్చానని, మిగిలిన ప్రాంతాలకు కూడా నీరు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. నాగార్జునసాగర్ నుంచి నీరు రేపు విడుదల చేస్తున్నామని అవసరమైన చెరువుకు నీరు మళ్లించే అవకాశం ఉందని అన్నారు. రైతులు పామాయిల్, వక్క వంటి పంటలు సాగు చేసుకోవాలని వీటికి మిర్చి, పత్తి వంటి అంతర పంటలు వేసుకోవచ్చని అన్నారు. పామాయిల్ సాగు చేస్తే ఎకరానికి 50 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొక్కలకు, అంతర్ పంటలకు, డ్రిప్ ఏర్పాటుకు సబ్సిడీ అందిస్తామని అన్నారు. 10 కిలోమీటర్ల దూరంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని, రైతుల పొలాల వద్దకే వచ్చి పంట కొనుగోలు చేస్తారని మంత్రి తెలిపారు. పామాయిల్ పంట సాగు చేస్తే ఎకరానికి 2 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు. వేసవి కాలంలో కూడా రఘునాథపాలెం మండలంలో చెరువుల నింపే బాధ్యత తీసుకుంటానని, మంచి లాభ సాటి పంటలు రైతులు సాగు చేయాలని మంత్రి కోరారు. పిల్లలు మంచి చదువులు చదివేందుకు రఘునాథపాలెం మండలంలో అద్భుతమైన పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, స్వామినాథన్ సంస్థ ద్వారా పాఠశాల, యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలను స్థానికంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు చదువుకొని ఉన్నత స్థితికి వెళ్తే మనం నిశ్చింతంగా ఉండవచ్చని అన్నారు. పిల్లలకు మనం ఇచ్చే అతి పెద్ద ఆస్తి చదువు మాత్రమేనని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు నిరంతరాయంగా మంత్రివర్యులు కృషి చేస్తున్నారని అన్నారు. పామాయిల్ పంటను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే దిశగా నిర్విరామ కృషి చేస్తున్నారని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో నూతనంగా 3992 రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసిందని, రఘునాథపాలెం మండలంలో 980 కుటుంబాలకు రేషన్ కార్డులను జారీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మంజూరైన నూతన రేషన్ కార్డులను గ్రామంలోని మహిళలకు అందజేశారు. అంతకుముందు మహిళలు కోలాటం, బంజార నృత్యం చేస్తూ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఆత్మ కమిటీ చైర్మన్, పిఏసిఎస్ కమిటీ చైర్మన్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ రూపొందించాలి

మొదటి పేజీ తరువాయి



ఈ సమావేశంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కమిషనర్ కాలేజ్, టెక్నికల్ ఎడ్యుకేషన్ దేవసేన, కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, ఇతర విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రారంభానికి సంబంధించి అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. వివిధ శాఖల ఉన్నతాధికారుల సూచనలతో ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీలో ప్రవేశపెట్టాల్సిన కోర్సులు, మౌలిక సదుపాయాలు, భవనాల నిర్మాణం, నిధుల సమీకరణ తదితర అంశాలపై సమీక్ష జరిగింది. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుంచే యూజీ మరియు పీజీ స్థాయిలో బిఎస్సీ జియాలజీ, బిఎస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్, ఎమ్మెస్సీ జువాలజీ, ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ కోర్సులు ప్రారంభించాలని, ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌కు సూచనలు ఇచ్చారు. రాబోయే మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయి విశ్వవిద్యాలయం నిర్మాణం కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, విదేశాలలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలను సందర్శించి అభ్యాసం చేసి, అక్కడి అనుభవాల ఆధారంగా మౌలిక సదుపాయాలు, కోర్సుల రూపకల్పన చేయాలని నిర్ణయించారు. అంతేగాక, విద్యార్థులకు పరిశోధనలో ప్రోత్సాహం కల్పిస్తూ, ఉద్యోగ అవకాశాలు పొందేలా యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించారు. దీనికోసం రూసా నిబంధనల ప్రకారం నిధుల సమీకరణ చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత విద్యా రంగానికి సంబంధించిన కీలక అధికారులంతా సమావేశంలో పాల్గొని, ప్రపంచంలో మొట్టమొదటి ఎర్త్ సైన్స్‌కు ప్రత్యేకమైన యూనివర్సిటీ స్థాపనకు అవసరమైన చర్యలు, కోర్సులు, విద్యార్థుల సంఖ్య వంటి అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రికి సమర్పించి, వారి ఆమోదంతో ఆగస్టులో యూనివర్సిటీ ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉద్యమ కాలంలోనే ఈ యూనివర్సిటీకి సంబంధించిన సంకల్పం తీసుకున్నట్లు గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖనిజ సంపదకు కేంద్రంగా నిలుస్తుందని, జిల్లాలోని ఖనిజ వనరులను సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రత్యేక ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. కలెక్టర్ ఇప్పటికే ఒక నివేదికను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని, శాసనసభ్యుల సహకారంతో ప్రభుత్వం మద్దతు తీసుకురాగలిగామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జియాలజీ, భూవిజ్ఞానానికి సంబంధించిన విశ్వవిద్యాలయాలు ఉన్నా, పూర్తిగా ఎర్త్ సైన్స్‌కు అంకితమైన విశ్వవిద్యాలయం ఇదే మొదటిదని స్పష్టమైంది. అత్యున్నత స్థాయికి ఈ విశ్వవిద్యాలయం ఎదగాలంటే, యోగితా రాణా లాంటి అనుభవజ్ఞులైన అధికారుల పర్యవేక్షణ ఎంతో కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్ కోసం కేటాయించిన 300 ఎకరాల భూమిలో, మూడు సంవత్సరాలలో శాశ్వత భవనాలు, అవసరమైన వసతులతో కూడిన యూనివర్సిటీగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రితో చర్చించి అవసరమైన నిధులను కేటాయిస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు భారత మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరుతో ఈ విశ్వవిద్యాలయాన్ని డా. మన్మోహన్ సింగ్ ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ”గా నామకరణం చేయాలని మంత్రివర్గం ఆమోదించిన విషయాన్ని మంత్రి తెలియజేశారు. అనంతరం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో ఎర్త్ సైన్సీ యూనివర్సిటీ ప్రారంభించడం జిల్లా అభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. జిల్లా, రాష్ట్ర, దేశంలోని విద్యార్థులకు ఈ విశ్వవిద్యాలయం ద్వారా వారి విద్య ప్రమాణాలు పెంచుకోవడానికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధించటానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి యూజీ పీజీ కోర్సులలో ప్రవేశాలు మొదలవుతాయని, రాబోయే మూడు సంవత్సరాలలో విశ్వవిద్యాలయంలో కావలసిన అన్ని కోర్సులు ప్రవేశపెడతామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు భూమిపై అవగాహన, భూమికి సంబంధించి అన్ని పరిశోధనలకు సంబంధించిన అన్ని కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో విద్యార్థులకు సౌకర్యాలు, వివిధ రకాల కోర్సులు తదితర సదుపాయాలు కల్పనకు వివిధ దేశాల విశ్వవిద్యాలయాల సమన్వయంతో రూపొందిస్తామన్నారు. దీనికిగాను మూడు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆ కమిటీల ద్వారా ఏ కోర్సులు ప్రవేశపెట్టాలి, ఉపాధ్యాయులు నియామకం వంటి వాటిపై నిర్ణయాలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కమిషనర్ కాలేజ్,టెక్నికల్ ఎడ్యుకేషన్ దేవసేన మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ వంటి గొప్ప వ్యక్తి పేరు మీద ఏర్పాటైన ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ ప్రారంభించటం మన రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. రాముడు కాలు మోపిన ఈ భూమిలో అద్భుతమైన యూనివర్సిటీ స్థాపించడంలో దేశంలోనే వివిధ రంగాలలో నిపుణులను కమిటీలో సభ్యులుగా చేయడం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో పూర్తిస్థాయి ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రపంచంలోనే జియో లాజికల్ మ్యూజియంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉందన్నారు. జిల్లాలో అద్భుతమైన కనీస సంపద, గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నటువంటి ఈ జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన ద్వారా మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులుతో పాటు పాటు దేశంలోని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. తాను కూడా ఒక మారుమూల ప్రాంతం నుండి ఐఐటి చదివి ఈ ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ స్థాపనలో పాలుపంచుకోవడం ఎంతో గర్వ కారణంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇల్లందు క్రాస్ రోడ్ లోపల టూరిజం హోటల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూరిజం హోటల్ నిర్మాణ పనులను త్వరితగతిని పూర్తి చేయాలని., ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం టూరిజం హోటల్‌ను ప్రారంభించే విధంగా అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టూరిజం హోటల్ ఆవరణలో ఆకర్షణీయంగా మొక్కల పెంపకం సుందరీకరణ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి చైర్మన్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి వైస్ ఛాన్సర్ కాకతీయ యూనివర్సిటీ, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వైస్ ఛాన్సర్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ, ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ సెక్రటరీ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ వి. రామచంద్రన్ రిజిస్ట్రార్ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ, సౌందర్య జోసెఫ్ రూసా ప్రతినిధి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డల.. అరణ్య రోదన

మొదటి పేజీ తరువాయి

ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ఏజెన్సీ గ్రామాల్లో వాగులు వంకలు పొంగి పొర్లి పంట పొలాల్లోకి చేరిన వరద నీరు చేరింది. కిన్నెరసాని, జల్లేరు వాగులు ప్రవహించడంతో కర్ణెగూడెం, చంద్రాపురం, రాయిగూడెం గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. గత ఏడాది నుంచి కర్ణెగూడెం జల్లేరు వాగుపై నిర్మిస్తున్న వంతెన పనులు నత్త నడకన కొనసాగాయి. ఈ ఏడాది కూడా మర్కోడు కర్ణేగూడెం మధ్య జల్లేరు వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు ఇప్పుడు అయ్యేలా లేవని వంతెన పూర్తయ్యేసరికి మళ్లీ ఏడాది కావచ్చు పొంగుతున్న జల్లేరు వాగుపై గిరిజనులు, గర్భిణీలు వాగులు దాటలేక అనేక ఇబ్బందులు పడటంతో డిఎం ఎఫ్.టి ద్వారా జల్లేరుపై గత ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ 4.60 కోట్లు నిధులు కేటాయించగా ఆయా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ గత ఏడాది జూన్, జూలైలో హై లెవెల్



వంతెన పిల్లర్లు పూర్తి చేశారు. అధికారుల పర్యవేక్షణ కొరవడి పనుల్లో నాణ్యత లోపించి బ్రిడ్జి నిర్మాణం ఎంచుకున్న ప్రదేశం సరైనది కాదు తెలియదు కానీ గత ఏడాది జల్లేరు వరదకు మూడు పిల్లర్లు కూలిపోయాయి. బ్రిడ్జి ఈ ఏడాది కూడా పూర్తి కాకపోవడంతో కర్నెగూడెం చంద్రాపురం, గ్రామస్తుల కష్టాలు వర్ణనాతీతం.. ఈ క్రమంలోనే కూలిపోయిన పిల్లర్ల స్థానాల్లో నూతన పిల్లర్లు వేసేందుకు నాలుగైదు నెలల క్రితం పనులు ప్రారంభించగా,ఆయా పనులు నత్త నడకన కొనసాగించి వర్షాలు వస్తున్న నేపథ్యంలో యధావిధిగా పనులని నిలిపివేశారు. ఈ ఏడాది కూడా గర్భిణీలకు, వికలాంగులకు గ్రామస్తులకు కష్టాలు తప్పేది లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటేల్, స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పనుల జాప్యంపై దృష్టి పెట్టి బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## పట్టపగలే వీధిలైట్ల వెలుగులు

### విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఖజానకు గండి



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) -** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం,సిబ్బంది అశ్రద్ధతో భద్రాచలం పట్టణ కేంద్రంలో వీధుల్లోని ఎల్.ఈ.డి లైట్లు రాత్రి పగలు తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. ఒక వైపు ప్రభుత్వం విద్యుత్ ప్రజలకు అందించడానికి అనేక విధాలుగా కృషి చేస్తుంది. కానీ భద్రాచలం పట్టణ కేంద్రంలో విద్యుత్ నిరుపయోగమవుతుంది. వీధిలైట్లు రాత్రిపూట వెలుగుతూ పగటి పూట ఆఫ్ అవుతుంటాయి.సాధారణంగా సాయంత్రం 6గంటలనుంచి ఉదయం 6 గంటల వరకు వెలుగుతుండాలి. కానీ భద్రాచలం పట్టణం ఏ ఎస్ ఆర్ కాలనీలో కొన్ని రోజులుగా 24 గంటలు వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయి. గతంలో పంచాయతీల ఆధ్వర్యంలో ఎలక్ట్రిషియన్ వీధిలైట్ల నిర్వహణ, వీధి లైట్ల మర్మమతులు చేసేవాడు. అయితే ప్రభుత్వం విద్యుత్ పొదుపు, వ్యయ, ప్రయాసలు తగ్గించుకోవడంలో భాగంగా గతంలో ఉన్న ట్యూబ్ లైట్ల స్థానంలో ఎల్ఇడి బల్బులను అమర్చింది. దీని అమలు ఎలా ఉన్నా ఆచరణలో మాత్రం సాధ్యం కాకపోవడంతో పగలూరాత్రీ తేడా లేకుండా విద్యుత్ దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రయోగానికి విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తున్నారు. ఏటా విద్యుత్ పొదుపు భావితరాలకు భవిష్యత్తు అంటూ అధికారులు అనేక కార్యక్రమాలు చేపడుతున్న అది ఫొటోలకే పరిమితమయ్యిందే తప్ప ఉపయోగం లేకపోడంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని పలువురు విమర్శిస్తున్నారు. పగటి వేళల్లో లైట్లు నిత్యం వెలుగుతూ ఉండడం చూస్తుంటే అధికారుల నిర్లక్ష్యం ధోరణి అర్థం అవుతుందని ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో అధికారులు పర్యవేక్షణ ఉండాలని విద్యుత్ కు అంతరాయం కలగకుండ ముందు జాగ్రత్త లు తీసుకోవాలని వీధిలైట్ల నిర్వహణపై తక్షణం చర్యలు చేపట్టాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## భద్రాచలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**విద్యాశాఖ మంత్రిని నియమించాలి..**

**స్కాలర్షిప్స్ ,ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలి..**

**విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి...**

**ఎన్ఈపి-2020 రద్దు చెయ్యాలి...**

**ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు**



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) :** పెండింగ్లో ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో భద్రాచలంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమము విజయవంతమైంది.పట్టణంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపాయి.ఈ నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, పిడిఎస్యు డివిజన్ అధ్యక్షులు రామ్ చరణ్ భూపేందర్, శివప్రశాంత్ మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుమేరకు భద్రాచలంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల బంద్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని అసమర్ధత ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా రూ 8,600 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాసులు ఇవ్వాలని, ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు విడుదల చేయాలని,నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టుల తోపాటు డీఈవో, ఎంఈఓ పోస్టులు భర్తీ చేయుటకు రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకు రావాలని కోరారు..అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలకు కళాశాలలు, హాస్టల్స్ సొంత భవనాలు నిర్మించాలని, సంక్షేమ హాస్టల్స్ జనరల్ హాస్టల్స్ పెండింగ్ లో ఉన్న మెస్ ,కాస్మోటిక్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని, తదితర డిమాండ్ల విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు బందు నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను తక్షణమే పరిష్కరించ క పోతే వామపక్ష విద్యార్థి ల సంఘాలతో రేవంత్ రెడ్డి సర్కారుకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేస్తామని, విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటలాడుకుంటే బిఆర్ఎస్, ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.ఈ బంద్ కు సహకరించిన విద్యార్థులకు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,రామ్ చరణ్, ఆదిత్య స్టాలిన్ మనోజ్ కార్తీక్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సమస్యలపై విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు పూర్తిగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ బుధవారం నిర్వహించారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనే డిమాండుతో పాటు,గురుకులాలకు కొత్త భవనాలు, పాఠశాలలకు మౌలిక వసతులు, ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టులు భర్తీ చేయాలని, హాస్టల్ భవనాలు నిర్మించాలని సంఘాలు డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని కూడా కోరారు. ఈ బందలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కిషోర్, ఎఐవైఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ కర్లపూడి సుందర్రావ్, పీడీఎస్ యూ నాయకులు గణేష్, అరుణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## 40 కేజీల బెల్లం, 2 కేజీల పటిక, 2 లీటర్ల నాటుసారా పట్టివేత..



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** నాటుసారా రవాణా సమాచారం మేరకు టేకులపల్లి మండలం బొమ్మనపల్లి పరిధిలోని కోరుకొండ క్రాస్ రోడ్డులో బుధవారం వాహన తనిఖీలు నిర్వహించిన కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ద్విచక్ర వాహనం మీద తరలిస్తున్న 40 కేజీల బెల్లం, 2కేజీల పటిక, 2 లీటర్ల నాటు సారాయి పట్టుకున్నారు. మండలంలోని బిల్లుడు తండాకు చెందిన బానోతు కిషన్ అనే వ్యక్తి మీద కేసు నమోదు చేసి అతని వద్ద నుంచి బెల్లం, పటిక, నాటుసారా, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు డిటిఎఫ్ ఎస్ ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్ పాషా, వెంకట నారాయణ, సుమంత్, శ్రావణి, రమేష్, పార్థసారథి పాల్గొన్నారు.

## మైనార్టీ మంత్రి కావాలి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే మైనార్టీని మంత్రి నీ నియమించాలని తెలంగాణ ఉద్యమ నాయకులు మహమ్మద్ ఖాజా పాష డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మైనారిటీ మంత్రి లేక పోవడంతో ముస్లింల సమస్యలు కుంటుబడి పోతున్నాయని, పట్టించుకునే నాధుడు లేదని ఆయన వాపోయారు. కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే మైనారిటీ శాఖ మంత్రిని నియమించి ముస్లింలకు న్యాయం చేయాలని కాజా పాష కోరారు.

## విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** విద్యుత్ షాక్ తో ఓ ఎద్దు మృతి చెందిన సంఘటన టేకులపల్లి మండలం అందుల గూడెం బుధవారం జరిగింది. కుంటల గ్రామానికి చెందిన చెందిన రైతు గొగ్గేల కోటేశ్వరరావు వ్యవసాయ పనుల నిమిత్తం రోజువారీగా ఉదయాన్నే ఎడ్లను మేతకు విడువగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానకి స్తంభం తడిసి స్తంభానికి విద్యుత్ సరఫరా అవ్వడం జరిగింది. ఆ స్తంభాన్ని ఎద్దు పై తగలడంతో విద్యుత్ షాక్కు ఆ ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఎద్దును కోల్పోయిన రైతుకు విద్యుత్ అధికారులు, ప్రభుత్వం చే జరిగిన నష్టానికి న్యాయం చేయాలని కోరారు.

## ఇమాం, మౌజన్‌లు ధృవీకరణ పత్రాలు జులై 31లోపు సమర్పించాలి

### మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకుబ్ పాషా



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని మసీదుల్లో సేవలందిస్తున్న ఇమాం, మౌజన్‌ల గౌరవ వేతనం కొనసాగించేందుకు వారు తమ దృవీకరణ పత్రాలను ఈ నెల 31వ తేదీలోపు సమర్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఆదాయ దృవీకరణ పత్రం, మసీదు కమిటీ నుంచి సర్వీస్ సర్టిఫికెట్ పత్రాలను ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలోని వక్ఫ్ బోర్డు అధికారికి అందజేయాలని సూచించారు. పత్రాలు సమర్పించని యెడల గౌరవ వేతనాలు రద్దయ్యే అవకాశం ఉందని యాకూబ్ పాషా హెచ్చరించారు. మరిన్ని వివరాల కోసం 8520860785 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** ఇల్లందు ఏరియాఎస్సీఎంకేఎస్ కమిటీ ఆధ్వర్యంలో బీఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.దీనిలో భాగంగా ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు అధ్యక్షతన బుధవారం వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని జేకే లోని బీఎంఎస్ కార్యాలయం, ఏరియా గనులలో జెండా ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు మాట్లాడుతూ కార్మికుల పక్షాన ఎటువంటి లాభాపేక్ష లేకుండా బీఎంఎస్ పనిచేస్తోందని, రాబోయేరోజుల్లో కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. భద్రతా, సంక్షేమం, ఆరోగ్యం, ఆర్థిక వేతనం, సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం బీఎంఎస్ కార్మికుల పక్షాన నిలుస్తుందని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రెటరీ పి.లీలకృష్ణ, జాయింట్ సెక్రెటరీ నాగేశ్వరరావు, ఆర్గనైజ్ సెక్రెటరీ రాజశేఖర్, ట్రెజరర్ శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల చిరునవ్వులతో ప్రభుత్వం మనుగడ






**మహాలక్ష్మి పథకంతో మహిళలకు స్వేచ్ఛ, భరోసా**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కొత్తగూడెం ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)–** మహిళల చిరునవ్వుతోనే ప్రభుత్వం మనుగడ సాగిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం ఆర్టీసి బస్టాండ్ నందు 200 కోట్ల ఉచిత ప్రయాణాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు విద్యాచందన, కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండవ రోజే సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్లు మంది ఇప్పటివరకు ప్రయాణాలు సాగించారన్నారు. దీని ద్వారా మహిళలకు ప్రయాణ చార్జీ రూపంలో రూ 6680 కోట్లు ఆదా అయ్యాయి అని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు స్వేచ్ఛ మరియు భరోసా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి అన్ని సంక్షేమ పథకాలను మహిళలకే రూపొందించింది అన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 9 బస్సులు నడుపుతున్నారు అని తెలిపారు.మహిళలను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో ఏ సంక్షేమ పథకమైన ఇందిరమ్మ ఇల్లు, రూ 500లకే గ్యాస్ సిలిండర్ తదితర పథకాలు అన్ని మహిళలకే రూపొందించడం జరిగిందన్నారు. మహిళలకు ఇవ్వడం ద్వారా తమ కుటుంబాల అభివృద్ధితోపాటు దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం పరుచుకొని మహిళలను అభివృద్ధి చెందాలన్నారు. దేశంలోనే ప్రభుత్వం చేపడుతున్న పథకాలు తెలంగాణ మోడల్ గా ఉన్నాయన్నారు.కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలోభాగంగా కొత్తగూడెం నుండి హైదరాబాద్, నాగపూర్ మరియు రాజమహేంద్రవరం వరకు జాతీయ రహదారులు మంజూరు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కొత్తగూడెం ప్రధాన నగరంగా రూపాంతరం చెందుతుందన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి రహదారులతో పాటు విద్య, వైద్య రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మణుగూరు నుండి కిరండోల్ రైల్వే లైన్ నిర్మాణానికి మంజూరు కాగా పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు 16 కిలోమీటర్ల రైల్వే లైన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని ఈసందర్భంగా మంత్రి తెలిపారు. అదేవిధంగా కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ..ఒకప్పుడు నష్టాలలో ఉన్న ఆర్టీసీ సంస్థ ప్రభుత్వం ఏర్పడిన 18 నెల కాలంలో 200 కోట్ల ఉచిత ప్రయాణాలతో రూ 6680 కోట్ల ఆదాయాన్ని గడించటం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కొత్తగూడెం మరియు పాల్వంచలో నూతన బస్టాండ్ల నిర్మాణం చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడటం తో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి ఉపయోగపడుతున్నాయి అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకొని మహిళలు ఉద్యోగాలకు, వైద్య అవసరాలకు, చదువుకోవడానికి ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడుతుందని దీని ద్వారా ఆత్మస్థైర్యాన్ని ప్రభుత్వం నింపిందన్నారు. అనంతరం జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం చేసిన మహిళా విద్యార్థులు, ప్రైవేట్ ఉద్యోగులకు, లబ్ధి చేకూరిన మహిళల కు మంత్రి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెడికల్ కార్డు పునరుద్ధరణకు అవకాశం



**విశ్రాంత ఉద్యోగులు, కుటుంబీకులు సద్వినియోగం చేసుకోండి**

**ఇల్లందు జీఎం కృష్ణయ్య**

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి ఇల్లందు ఏరియాలోని విశ్రాంత కార్మికులు, వారి భార్యలు మెడికల్ కార్డు పునరుద్ధరణ చేయించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతఏడాది నవంబరులో ఉద్యోగులు లైవ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండగా ఏరియాలోని 125 మంది అందజేయలేదన్నారు. కార్డు రెన్యువల్ చేయించుకోకపోతే వైద్యసేవలు పొందేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. సంబంధిత ధ్రువపత్రాలను ఆన్లైన్లో సమర్పించి కార్డు పునరుద్ధరణ చేయించుకోవాలని సూచించారు.

# నిజాం అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరిచింది ప్రజానాట్య మండలి

**తెలంగాణ సాంస్కృతిక విధానాన్ని ప్రభుత్వం ప్రకటించాలి**

**జిల్లా ప్రజానాట్యమండలి 3వ మహాసభను ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ డిమాండ్**




**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) :** తెలంగాణలో నాడు ప్రజల్ని ఆరాచకంగా పాలించి బానిసలుగా ఎంచి రజాకార్ల దాడులతో నియంతృత్వాన్ని సాగించిన నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరిచి తెలంగాణ పోరాటానికి సాయుధుల్ని చేసింది ప్రజానాట్య "మండలి' అని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ అన్నారు. బుధవారం సి.ఆర్. భవన్ లో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3 వ మహా సభను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బాంచన్ నీ కాల్ మొక్త అన్న సామాన్య ప్రజల్ని సాయుధ పోరాటానికి చైతన్యపరిచింది నాటి ప్రజా నాట్య మండలి. సమజంలో ఉన్నా మూఢ విశ్వాసలు, కులమత దురాహంకారానికి వ్యతిరేకంగా ప్రజల్ని, ఆ కాళారూపాల ద్వారా ఆలోచింపచేసి, సమాజాన్ని చైతన్య పరుస్తుంది ప్రజానాట్యమండలి అని తెలిపారు. కాఖర్ పేరుతో అమాయకమైన గిరిజనులపై జరిగే దాడులను ఆపాలన్నారు ప్రజానాట్యమండలి జెండాను సీనియర్ కళాకారుడు రాందాస్ ఆవిష్క రించారు.

**తెలంగాణ సాంస్కృతిక విధానాన్ని ప్రకటించాలి**

ప్రభుత్వం వెంటనే సమగ్ర సాంస్కృతిక విధానాన్ని ప్రకటించాలని అరులైన కళాకారులందరికి సాంస్కృతిక సారథిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వత్తి కళాకారులకు బ్యాంక్ లోన్లు, వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలన్నారు. సభకు శనిగారాపు శ్రీనివాస్, పండగ రాంబాబు అధ్యక్ష వర్గంగా ఉన్నారు . సభకు ముందు అమర కళాకారులకు సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా, రాష్ట్ర కార్యదర్శి మేముల కొండలరావు, నిర్మాణ బాధ్యులు నరాటి ప్రసాద్, అధ్యక్ష, కార్యదర్శులు సురేందర్, కాటూరి రాము, అడుసుమిల్లి, సాయి బాబు ముత్యాల విశ్వనాదం, వీసంశెట్టి పూర్ణ చందర్ రావు, నిమ్మల రాంబాబు, కేలోత్ కృష్ణ, మేదిని లక్ష్మి, వజ్జ రాజ్యలక్ష్మి, కనకం కొమరయ్య, రామాచారి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం జోరువానలో రోడ్డెక్కిన రైతులు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలని టేకులపల్లి,బొమ్మనపల్లి, బోడు సెంటర్ లలో యూరియా కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి,రైతాంగానికి యూరియాను అందించాలని సిపిఐ ఎంఎల్, అఖిల భారత రైతు కూలి సంఘం టేకులపల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో రైతాంగం జోరు వానలో రోడ్డెక్కి రాస్తారోకో బుధవారం నిర్వహించారు.గతంలో మనిషికి ఐదు నుండి మూడు కట్టలు ఇచ్చి, రైతుకుఒక కట్ట మాత్రమే ఇ స్తామని, చెప్పడంతో రైతాంగం ఆగ్రహంతో రోడ్డు ఎక్కడం జరిగిందన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ అధ్యక్షతన టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, డి ప్రసాద్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూరియా కొరతను సృష్టించి,ఆ తదుపరి సబ్సిడీని ఎత్తివేయాలని, దుర్బుద్ధితో ఉన్నట్లు తెలుస్తుందన్నారు. రాష్ట్రాలకు యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గం పలుమార్లు, కేంద్ర ప్రభుత్వానికి విన్నవించుకున్న చలనం లేదని , రైతాంగం తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా చేయని యెడల ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రాంబాబు, రామయ్య, సమ్మక్క , రైతులు పాల్గొన్నారు.

# విజయవంతమైన జాబ్ మేళా






**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణపరిధిలోని దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా సమర్ధనం ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజేత మాట్లాడుతూ. క్రమశిక్షణ నైపుణ్యత కలిగి ఉంటే ఉద్యోగంలో రాణించవచ్చని ఈ జాబ్ మేళాలో ఎక్కువగా మహిళలు హాజరు కావడం సంతోషాన్ని కలిగిస్తుందని ఆమె అన్నారు. ఈ రోజుల్లో ఉపాధిని పొందేందుకు చాలా శిక్షణ మార్గాలు ఉన్నాయని తద్వారా నైపుణ్యత పెంచుకొని ఉపాధి పొందేందుకు కృషి చేయాలన్నారు. క్రమశిక్షణ పట్టుదల ఉంటే ప్రైవేట్ రంగంలో సైతం ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ప్రతిభతో ఉద్యోగం పొందాలని ఆకాంక్షించారు. జాబ్ మేళా నిర్వాహకులను అభినందించారు.30 కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళాలో 250 పైగా అభ్యర్థులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సమర్ధనం రిపోర్టింగ్ ఆఫీసర్ సెంథిల్, తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ నలుపు శ్రావణ్ కుమార్, దరిపల్లి విద్యాసంస్థల అధినేత, ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కోడిరెక్క ఉమా శంకర్, వివిధ కంపెనీల హెచ్.ఆర్ లు పాల్గొన్నారు.

# సిపిఎ బిల్లు కేసు కొట్టి వేత

**న్యాయం గెలిచిందన్న ఏఐటీయూసీ కార్యదర్శి నజీర్**



**ఇల్లందు,సూర్య(మేజర్ న్యూస్)–** వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిపిఎ బిల్లును వ్యతిరేకిస్తూ 2019– 2020 మధ్యకాలంలో చేసినటువంటి అనేక ఉద్యమాల్లో భాగంగా పెట్టిన అక్రమ కేసు కొట్టివేయబడిందని ఏఐటీయూసీ ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ తెలిపారు. నాతోపాటు ఇంకా ఈ కేసులో ఉన్నటువంటి మౌలానా ఇనాయతుల్ల, సయ్యద్ మహబూబ్, తుపాకుల నాగేశ్వరావు, రామ్ సింగ్‌లు ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా చేసినటువంటి ఉద్యమాల్లో భాగంగా పెట్టిన అక్రమ కేసులో చివరకు న్యాయమే గెలిచిందని న్యాయస్థానంలో ఇలాంటి తీర్పులు మరెందరి జీవితాల్లో మార్పులు కానున్నాయని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

# మహిళల చిరు నవ్వులే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదాలు...







- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు
- ఉచిత బస్సు ప్రయాణంతో సగటున మహిళకు నెలకు 3 వేల రూపాయల వరకు ఆదా
- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



ఖమ్మం (సూర్య బ్యూరో): మహిళల చిరు నవ్వులే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా ఖమ్మం నగరం క్రొత్త బస్టాండ్ లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు .ఆర్టిసి ఉచిత బస్సు ప్రయాణం పట్ల మహిళల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనిత, జ్యోతి అనే మహిళలు, శ్వేత అనే విద్యార్థిని తమ కుటుంబానికి ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల నెలకు 3 వేల రూపాయల వరకు ఆదా అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలకపాత్ర పోషించిన శ్రీమతి సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో డిసెంబర్ 9 న మహాలక్ష్మి పథకం క్రింద ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు.చిన్న ఉద్యోగాలు, వ్యాపారా లు చేసే మహిళలకు ఉపయోగ కరంగా ఉచిత బస్సు ప్రయాణ పథకం ఉందని, 20 నెలల కాలంలో ప్రభుత్వం ఈ పథకంపై 6700 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు ఆర్టీసీ సంస్థ నిలబడేందుకు ఈ పథకం ఉపయోగ పడిందని అన్నారు.మహిళల చిరు నవ్వులే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదాలని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు కూడా మహిళల పేరు మీదే అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే అన్ని పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తామని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో అమలు జరిగిన తీరును పరిశీలించి పక్కన రాష్ట్రాల్లో ఉచిత ఆర్టీసీ బస్సు పథకం ప్రారంభమవుతుందని, మన తెలంగాణ దేశానికే ఆదర్శవంతంగా నిలిచిందని అన్నారు. సజ్జనార్ ఆధ్వర్యంలో ఆర్టీసీ సమర్ధవంతంగా పని చేస్తుందని అన్నారు. పాత బస్టాండ్ రద్దీ అవుతుంటే గత పాలకుల హయాంలో తానే కొత్త బస్టాండ్ నిర్మాణానికి రూపకల్పన చేశానని, మల్టీప్లెక్స్, ఫుడ్ కోర్టు, ఇతర సౌకర్యాలతో ఏర్పాటు చేయాలి అనుకున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో అవసరమైన సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, హైదరాబాద్ కు దీటుగా కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టామని, సాయంత్రం సమయంలో ఆహ్లాదంగా గడిపే విధంగా ఖిల్లా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. గతంలో లకారం చెరువు అభివృద్ధి చేస్తే చాలా మంది అడ్డు పడ్డారని, నేడు అక్కడ సాయంత్రం చాలా కుటుంబాలు ఆహ్లాదంగా గడుపుతున్నాయని, అదే స్థితిలో ఖమ్మం ఖిల్లా, వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు.ఖమ్మం నగరంలో మెడికల్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలు, స్వామి నారాయణ విద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజలు ఖమ్మంలో ప్రశాంతంగా జీవించేలా సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు.నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ గత 20 నెలల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మహిళలు 200 కోట్ల సార్లు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేశారని, అనేక మంది వివిధ పనులపై పల్లెల నుంచి పట్టణాలకు వస్తున్నారని, మహిళలకు నెలకు డబ్బులు మిగులుతున్నాయని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్ ఏర్పాటు, ఇతర వ్యాపారాల కల్పనకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ చిన్న, చిన్న వ్యాపారాలు, ఉద్యోగాలు చేసే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి స్వాతంత్ర్యం, కొత్త అవకాశాలు కల్పించిందని, మహిళలు నెలలో కొంత డబ్బులు ఆదా చేయడం వల్ల కుటుంబ స్థితిగతులు మెరుగుపడు తున్నాయని అన్నారు. ఆర్టిసి బస్సు ప్రయాణం వల్ల మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడంలో కృషి చేస్తున్న ఆర్టీసీ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల కలిగిన లాభాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలిచిన వారికి, మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేశారు. మంజూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అనంతరం గతంలో మూలగూడెం గ్రామస్థులకు ఇచ్చిన వాగ్దానం మేరకు మంత్రివర్యులు అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ, మహిళలతో కలిసి ఖమ్మం బస్ స్టాండ్ నుండి మూలగూడెం వరకు క్రొత్తగా బస్ సౌకర్యం కల్పించి, అదే బస్ లో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, ఖమ్మం ఆర్టీసీ రీజనల్ మేనేజర్, అర్బన్ తహసిల్దార్ సైదులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









## దండి సురేష్‌కు శుభాకాంక్షలు: ఆర్జేసి కృష్ణ



ఖమ్మం (సూర్య బ్యూరో): సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన దండిసురేష్ ను మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు,ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ ఆధ్వర్యం లో యాదవ సంఘం అధ్యక్షులు, మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, గౌడ సంఘం అధ్యక్షులు కత్తి నెహ్రూ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తాసీతా రాములు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం,గీతా వెంకన్న,కనకం జనార్ధన్ తదితరులు కలిసి బుధవారం సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ సురేష్ తన నియామకం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అని ఆకాంక్షించారు.మిగతా పార్టీలు కూడా బీసీ లకు తగు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అదేవిధంగా బీసీ లంతా ఒకతాటి పైకి వచ్చి 42శాతం రిజర్వేషన్ తో పాటు త్వరలో జరిగే కేంద్ర కులగణను కూడా విజయవంతం చేసుకుని బీసి లంతా రాజ్యాధికారం దిశగా పయనించాలన్నారు.

## ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం..



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : విద్యారంగ సమస్యలపై వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం రూరల్ మండలంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ మద్దతుతో బుధవారం విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సెలవులు ప్రకటించు కోగా...ఎదులాపురం జిల్లా పరిషత్ పాఠశాల, వరంగల్ క్రాస్ రోడ్ అప్పర్ ప్రైమరీ పాఠశాల, జలగం నగర్ జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు పలు పాఠశాలలను ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు దగ్గరుండి మూసివేయించారు. ఈ సందర్భంగా విద్య సంస్థల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మధు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి గణపరపు ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ రెబ్బగొండ్ల గోపి, ఏఐవైఎఫ్ నాయకులు మిరియాల నరుణ్ తేజ్ అక్కినపల్లి దేవయ్య, సన్నీ చింతల , ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి పట్టణాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దండి

**– మున్సిపల్ కమిషనర్‌కు తుమ్మల ఆదేశం.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**

సత్తుపల్లి పట్టణం క్లీన్ మరియు అందమైన ఊరులాగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహారావు కు ఆదేశించారు. బుధవారం నాడు సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ గంటలపల్లి లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీ మర్యాదపూర్వకంగా కలిసినప్పుడు మంత్రి మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణం అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేస్తూ అభివృద్ధి మరియు క్లీన్ సిటీగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు . వర్షాకాలం దృష్టిలో పెట్టు కొని డ్రైనేజీలు రోడ్డును శుభ్రంగా ఉంచాలని డివైడర్లో మొక్కలు అందంగా ఉండేటట్లు చూడాలని గతంలో సత్తుపల్లి అభివృద్ధిని చూడటానికి ఇతర ప్రాంతం నుంచి ఎమ్మెల్యేలు మంత్రులు సంబంధిత అధికారులను



సత్తుపల్లి కి పంపించి సత్తుపల్లి పట్టణములో డివైడర్లు మరియు వాటిలో నాటిన మొక్కల్ని చూడమని పంపించేవారని అదేవిధంగా ఇప్పుడు కూడా సత్తుపల్లి అంటేనే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది కాబట్టి అది ఇంకా పెరగాలి అని అన్నారు.

# మహిళా మహారాణులకు శుభాకాంక్షలు

**– 61.43 కోట్లు ఒక్క సత్తుపల్లి బస్ డిపో లో మహిళలకు లబ్ధి.**

**– రాష్ట్రంలో 200 కోట్లు మహిళలు ఉచిత రవాణా ప్రయాణాలు చేసి 6680 కోట్లు ప్రయాణ ఛార్జిలను ఆదా.**

**– ఆర్టీసీ వారు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట దంపతులు**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన నాటి నుండి ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో 200 కోట్లు మహిళలు ఉచిత రవాణా ప్రయాణాలు చేసి 6680 కోట్లు ప్రయాణ ఛార్జిలను ఆదా చేసుకున్న సందర్భంగా సత్తుపల్లి ఆర్ టి సి బస్టాండ్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని రాష్ట్ర మహిళా మణులు అందరికి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బస్సు ప్రయాణికుల తో ప్రయాణం చేసి ప్రభుత్వం అందించిన ఉచిత బస్సు పథకం గురించి స్వయం గా మహిళా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఒక్క సత్తుపల్లి బస్ డిపో లో మాత్రమే 1,73,32,735 మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు అని అందుకు గాను 61.43 కోట్లు ఒక్క సత్తుపల్లి బస్ డిపో లో మహిళలు లబ్ది పొందారు అని ఖమ్మం ఆర్ టి సి రిజియాన్ లో 7.38 కోట్లు ఉచిత ప్రయాణలు మహిళలు లబ్ది పొందారు అని ఉచిత బస్సు ప్రయాణం అందించడం వల్ల ఆర్థికంగా మహిళలకు కుటుంబ ఆరోగ్య పొదుపుకు కూడా ఉపయోగపడిందని, ఈ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అన్ని సంక్షేమ పథకాల్లో



పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క కి, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభా కర్ కి, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల కి, పొంగులేటి కి ధన్యవాద ములు తెలియ జేస్తూ తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జోష్ మరింతగా పెరిగిందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకు గ్యాస్ బండ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద12,000 రూపాయలు మరియు ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజలకి అన్ని పథకాలు అందుతున్న తరుణంలో మహిళల్లో ఆనందో త్సాహాలు కనబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి ఆర్ టి సి డి ఎం రాజ్యలక్ష్మి , రవాణా శాఖ అధికారులు, అర్ టి సి ఉద్యోగులు, మహిళా లబ్ధిదారులు, సత్తుపల్లి వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, చల్లగుల్ల కృష్ణారావు, కమల్ పాషా మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సక్రమంగా యూరియా అమ్మకాలు జరపాలి

**– అక్రమంగా యూరియా నిలువలు చేయరాదు**

**– ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఏ డి ఏ విజయచంద్ర.....**

**మధిర సూర్య మేజర్ న్యూస్**

సక్రమమైన పద్ధతిలో యూరియా అమ్మకాలు జరపాలని, అక్రమంగా యూరియా ఎరువులను నిలువలు చేసి యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని ఏడిఏ విజయ్ చంద్ర ఇరువుల దుకాణాల యజమానులను హెచ్చరించారు. బుధవారం మధిర,రాయపట్నం గ్రామాల్లోని వివిధ ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. 220 టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉందని రైతులెవరు యూరియా కోసం ఆందోళన పడవద్దని విజయ్ చంద్ర తెలిపారు. ఎరువుల డీలర్ల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించి స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని సూచించారు. డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. దీపావల్లి టపాసుల దుకాణాలను, కోళ్ల ఫారాలను తనిఖీచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సాయి దీక్షిత్ , ఏ ఈ ఓ లు నికిత గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.





## ఆర్ ఓ వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**





మండల పరిధిలో కాకర్లపల్లి లోనీ ప్రభుత్వ పాఠశాల లో సత్తుపల్లి సింగరేణి వారి సహకారం తో నూతన అర్ ఓ వాటర్ ప్లాంట్ ను బుధవారం నాడు ఎమ్యేలీ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించినారు. ఎమ్మెల్యే ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు స్వీట్స్ అందించి, చిన్నారులతో ముచ్చటించినారు. వీటితోపాటుగా కాకర్లపల్లి గ్రామం విద్యుత్ సేవలు అధికంగా అందించిన కోసం నూతన 5 ట్రాన్స్ఫార్మర్ లను ప్రారంభించినారు. అనంతరం వేంసూరు మండలం లింగపాలెం గ్రామం లో సత్తుపల్లి సింగరేణి వారి సహకారం తో లింగపాలెం గ్రామం లో నూతన అర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించినారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సింగరేణి పి ఓ, సింగరేణి అధికారులు,వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, లింగపాలెం కాంగ్రెస్ నాయకులు జెల్లి జగన్మోహన్ రావు, ఎర్రా సత్యం, సురేష్, జెల్లి ప్రసాద్ మరియు లింగపాలెం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మరియు వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీచర్స్ కాలనీ, తేల్దారిపల్లి లో జెసిబి సాయంతో వరద నీళ్లు తొలగింపు

**. ఏదులాపురం మున్సిపల్ కమిషనర్– ఆళ శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**





ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో టీచర్స్ కాలనీ, తెల్దర్పల్లి వరద నీరు బీభత్సం వల్ల రోడ్డుపైకి రాగా కాలనీవాసులు రాకపోకలు ఇబ్బంది వల్ల తీవ్ర ఇబ్బందులకు గురైతే మున్సిపాలిటీకి తెలియజేయగా వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందిని పంపించి అకాల వర్షం వలన నిలువ ఉన్న నీటిని జెసిబి సాయంతో తొలగించడం జరిగింది. వర్షపు నీటి వల్ల సీజనల్ వ్యాధులు జలుబు, దగ్గు,జ్వరం, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు రాకుండా ఉండాలని వర్షపు నీటిని తొలగించారు అనే కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం ఏదులపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ శ్రీనివాసరెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ పిల్లి శ్రీనివాసరావు,జవాన్ హుస్సేన్ మరియు మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది.

SWARNA BHARATHI
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
(An Autonomous Institution & Accredited by NAAC with A+)
Approved by AICTE, Non-Minority & Affiliated to JNTUH
Pakabanda Street, Khammam-507 002
SBIT

TGECET SPOT ADMISSIONS – 2025

Applications are invited from the eligible candidates for admission into II year B.Tech. (Lateral Entry) for the leftover seats after TGECET-2025 Counselling for the Academic Year **2025-26**.

| Courses | CSE | ECE | EEE |
|---|---|---|---|

The details of the seat availability, eligibility criteria and other norms are available on the college website: **www.sbit.ac.in/spot admissions**. Candidates may attend for the Spot Admission with all original certificates at **11:00 AM on 26-07-2025** at Main Block, SBIT. Admissions will be made strictly as per the guidelines of the Convener, TGECET-2025, Hyderabad. The last date for submission of application along with copies of relevant certificates is **25-07-2025 by 5 PM.**

Date: **23-07-2025**

**Dr. G. Raj Kumar,** M.Tech., Ph.D., Principal

**Sri G. Krishna,** M.Sc., M.Ed. Chairman

Mobile: 9849987609, Ph.No.8712112331, 8712712331, www.sbit.ac.in; principal@sbit.ac.in

సూర్య
గురువారం 24 జూలై 2025

# పథకాలు అందుతున్నాయా... అందరికీ....

**- సంక్షేమ పథకాలు ఇంటింటిలో వివరిస్తూ....**
**-14 కళ్యాణ లక్ష్మి, 41 సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఇంటికి వెళ్లి అందిస్తూ...**
**- ప్రజల్లో కలుస్తూ ప్రజల సమస్యలు తీరుస్తూ....**
**- ప్రజల వద్దకు పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతున్నాయా...అమ్మా...అని గ్రామా లలోని వీధి వీధిలో ఇంటింటికి తిరుగుతూ మహిళలను, అడుగుతూ... సమస్యలను ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజలవద్దకే పాలన... ప్రజల్లోకి వెళితేనే పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా... లేదా వారి సమస్యలు తెలుసుందన్న భావనతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఉచిత కరెంటు వస్తుందా...? రూ.500 గ్యాస్ అందుతు ందా... రైతు భరోసా వచ్చిందా... సన్న రకం ధాన్యం బోనస్ వచ్చిం దా... ఇందిరమ్మ ఆత్మీయ భరోసా... రేషన్ షాపుల్లో సన్న బియ్యం తీసు కుంటున్నారా... పంట రుణమాఫీ అయ్యి ందా... గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాలు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలిస్తూ అధికారులను ఆదేశిస్తూ ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ ముందుకు సాగుతున్నారు ఎమ్మెల్యే రాగమయి దయానంద్. పెనుబల్లి మండలంలోని 21 గ్రామాలలో బుధవారం విస్తృతంగా ఆమె పర్యటించి 14 కళ్యాణ లక్ష్మి, చెక్కులు, 41 ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.10.63 లక్షలు చెక్కులను స్వయంగా ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు అందజేసారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసు కుంటున్నారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజలకు దగ్గరగా ఉండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్థానిక పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

**ఇందిరమ్మ ఇండ్ల పురోగతి భేష్....**

పెనుబల్లి మండలంలో 616 ఇంద్రమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని అన్నారు. 596 ఇల్లు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన ఇండ్లు స్లాబ్ వరకు నిర్మాణం పూర్తయ్యారని బిల్లులు సకాలంలో లబ్ధిదారులకు సకాలంలో చెల్లిస్తుందని తెలిపారు. గంగాదేవిపాడు గ్రామంలో అనారోగ్యంగా గురైన కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. తాళ్లపంట, పెనుబల్లి ల్లిలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను ఆమె పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, భాగం నీరజ, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, రాజబోయిన కోటేశ్వరావు, చీకటి చిన్న నరసింహారావు, గూడూరు మాధవరెడ్డి, అలుగోజు చిన్నస్వామి, పసుమర్తి విశ్వనాథ్, బొర్రా కోటేశ్వరావు, ఆచం టి శ్రీను, షేక్ కరిముల్లా, మాలోతు రాధాకృష్ణ, గోగినేని రమేష్, మేక తొట్టి కాంతయ్య, వంగా దామోదర్, ఈడ కమలాకర్, వంగ నిరంజన్, దూదిపాళ్ల ప్రసాద్, బానోతు జగన్, వంకాయలపాటి పవన్ కుమార్, మిట్టపల్లి కిరణ్ కుమార్, దొంతు మాధవరావు, కావిటి శ్రీను, భుఖ్య ప్రసాద్, పోతురాజు కిషోర్, కర్రి కమలాకర్, వీరబోయిన ప్రకాష్, శీలం వెంకటేష్ రెడ్డి, మల్లెల రాజా, కేలోతు సురేష్ నాయక్, పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తు పట్టుబడిన లారీ

**-కేసు నమోదు చేసిన సత్తుపల్లి పోలీసు వారు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతి ఒక్క పేదవారు గృహ నిర్మాణం చేప ట్టిన తరుణంలో ఇసుక , మట్టి అనేవి చాలా ప్రాముఖ్యమైనది . ఇదే అవకాశం గా తీసుకొని ఇసుకను ఎక్కువ ధరకు అమ్మకం జరుగుతున్న తరుణంలో సామాన్య ప్రజలు ఇసుకను కొనలేక చివరికి ప్రభుత్వం ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇదే తరుణంలో సత్తుపల్లి పోలీసు వారు ఉక్కు పాదం మోపి ఇసుక మాఫియాను అరికట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు ఇది తరుణంలో బుధవారం ఉదయం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం నాడు నాడు ఎస్సై పి .ప్రదీప్ సిబ్బందితో కలసి పెట్రోలింగ్ చేయుచు సత్తుపల్లి మండలం గంగారం సెంటర్ కు వెళ్ళగా అక్కడ అశ్వరావుపేట వైపునుండి వస్తున్న ఏ పి 39 డబ్ల్యూ ఈ 5000 నెంబర్ గల ఇసుక టిప్పర్ ని ఆపి చెక్ చేసి పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించి అట్టి ఇసుకను కొవ్వూరు రేవు నుండి అక్రమంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తెలంగాణ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ఇసుకను తీసుకొని వచ్చి చుట్టుప్రక్కల అమ్ముటకు తీసుకుని వస్తున్న అట్టి ఇసుక టిప్పర్ మరియు దాని డ్రైవరు స్టేషన్ కు తీసుకొని వచ్చి దాని డ్రైవరు కర్రీ కార్తీక్, మరియు ఒనర్లు నల్లరాజు,యెర్రంసెట్టి రాజశేఖర్,మరియు ఇసుకను డంప్ చేసి అమ్ముతున్న గంగారం గ్రామస్తుడు బండారు రాజేష్ లపై కేసునమోదు చేశారని తెలిపినారు.

## ఎరువులు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ...

**- ఖమ్మం రూరల్ వ్యవసాయ అధికారులు.**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలంలో వ్యవసాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్, మండల వ్యవసాయ అధికారి జె. ఉమా నాగేష్ మండలంలోని ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఫెర్టిలైజర్ షాపుల నందు అందుబాటులో ఉన్న ఎరువులు వివరాలు స్టాకు రిజిస్టర్ లతోపాటు స్టాక్ బోర్డుల నందు పరిశీలించడం జరిగింది. రైతులకు వారి విస్తీర్ణం ల వారీగా యూరియా అమ్మకం చేపట్టాలని ఎమ్మార్పీ రేట్లు కన్నా ఎక్కువ అమ్మరాదని డీలర్లకు సూచించడం జరిగింది.తదుపరి సొసైటీ నిర్వాహకులతో మాట్లాడి ఎరువులను త్వరగా తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించడం జరిగినది. తదుపరి యూరియాను వ్యవసాయ మేతర అవసరాలకు వినియోగించ వద్దని ఖమ్మం రూరల్ మండలంలోని యూనిట్లను పరిశీలించి నాటి వివరాలను పరిశీలించడం జరిగింది.తదుపరి పొనేకల్ రైతు వేదిక లో డివిజన్ స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయిల్ ఫామ్ పంటను క్షేత్రస్థాయి లో రైతులను ప్రోత్సహించాలని ఫార్మర్ రిజిస్టర్ ని త్వరితగతిన పూర్తి చేయాలని పంటల నమోదును పకటబందిగా చేపట్టాలని ఆదేశించడం జరిగింది. క్షేత్రస్థాయిలో నానో యూరియా మరియు నానో డీఏపీ వినియోగాన్ని ప్రోత్సహించాలని వ్యవసాయ విస్తరణ అధికారులు సూచించడం జరిగింది . ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారులు సీతారా మీరెడ్డి, రాధా,వాణి ఉమా నగేష్ సాంకేతిక వ్యవసాయ అధికారి అరుణ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## మధిర డిపోలో మహాలక్ష్మి సంబరాలు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మహిళల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకానికి భారీ ఆదరణ లభిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మహిళలకు భద్రతను, ఆర్థిక ప్రయోజనాన్ని సర్కారు అందిస్తోంది.తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్టీసీ డిపోలు, బస్ స్టేషన్లలో వేడుకలు జరుపుకుంటున్నారు. దీనిలో భాగంగా మధిర ఆర్టీసీ బస్ డిపోలో బుధవారం మహాలక్ష్మి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మధిర తాసిల్దార్ రాళ్లబండి రాం బాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ , ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు ఏఎంసి వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం శెట్టి కిషోర్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగాప్రతిరోజు ఉద్యోగాలకు వెళ్లే మహిళలు పాఠశాలలకు వెళ్లి విద్యార్థినులు మరియు సాధారణ మహిళలు ను సత్కరించి వారికి బహుమతులు అందజేశారు. పాఠశాల విద్యార్థులకు మహాలక్ష్మి పథకంపై వ్యాసరచన పోటీలను నిర్వహించి అందులో చక్కటి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

## నానో యూరియా వాడకం పై అవగాహన



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

నానో యూరియా వాడకం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చునని వ్యవసాయ విస్తరణ అధికారి బంధం రజిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వద్ద రైతులకు నానో యూరియా పై అవగాహన కల్పించారు. నానో యూరియా వల్ల ప్రయోజనాలు, వినియోగించే విధానాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్, శివాలయం చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, తోటపల్లి స్వామి, జ్వాలా, గాలి శీను, గాలి రాముడు, కోసూరి కృష్ణ, నరసింహారావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు పేకాట స్థావరాలపై పోలీసు వారి దాడి

**- కేసు నమోదు చేసిన సత్తుపల్లి పోలీసు వారు**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

బుధవారం నాడు సత్తుపల్లి పోలీసు వారు రెండు పేకాట స్థావరాలపై దాడి చేసి పలువురుని అరెస్టు చేసి కేసు నమోదు చేసినారు. పోలీసు వారు తెలియజేసిన వివరాలు ప్రకారం బుధవారం మద్యాహ్నం సమయంలో సత్తుపల్లి పోలీసు వారికి రేజర్ల గ్రామం లో పేకాట ఆడుతున్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై పి.ప్రదీప్ తన సిబ్బందితో కలసి రేజర్ల వెళ్ళి అక్కడ పేకాట స్థావరం పై రైడ్ చేసి రేజర్ల గ్రామానికి చెందిన 1)గడ్డం సహదేవ్,2)ప్రొద్దుటూరి వాసు,3)విస్సంపల్లి రాంబాబు,4)కలపాల అశోక్,5)కాంచపోగు జనయ్య,6)చింతిరాల మారేష్,7)గద్దల వెంకటేశ్వరరావు,8)తడికమల్ల బాలకృష్ణ మంది వ్యక్తులు ను పట్టుకొని వారి వద్ద నుండి 8360/-రూపాయలు డబ్బులు,6సెల్ ఫోన్ లు, మరియు పెకముక్కలు స్వాదీనపరచుకొని పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చి పై 8 మందిపై కేసు నమోదు చేయనైనది అని తెలిపినారు.రెండవది స్థావరమైన మండల పరిధిలోని. రుద్రాక్షపల్లి గ్రామం లో పేకాట ఆడుతున్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై ఎన్.వీరేంద్ర తన సిబ్బందితో కలసి రుద్రాక్షపల్లి గ్రామం వెళ్ళి అక్కడ పేకాట స్థావరం పై రైడ్ చేసి రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన 1)అంగోతు రాంబాబు,2)కోట శ్రీను,3) ఉయ్యాల శ్రీనివాసరావు,4)జక్కా రామకృష్ణ,5)దేశిరెడ్డి సంజీవరెడ్డి, 6)బానొత్ లచ్చిరామ్ ,7)తోటకూరి రాము,8)పూచీ సాంబశివరావు మంది వ్యక్తులు ను పట్టుకొని వారి వద్ద నుండి 4890/-రూపాయలు డబ్బులు, మరియు పెకముక్కలు స్వాదీనపరచుకొని పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చి పై 8 మందిపై కేసు నమోదు చేయనైనది అని తెలిపినారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ కార్యక్రమాలు ప్రారంభం

**అన్నపురెడ్డిపల్లి , సూర్య (మేజర్ న్యూస్)–**

గ్రామాల స్వచ్ఛత కోసం వారంలో ఐదు రోజులు పాటు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ కార్యక్రమాల నిర్వహిస్తున్నామని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ కార్యక్రమాల్లో భాగంగా ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణాన్ని సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. కార్యాలయం లోపల ఉన్న సామాగ్రి, రిజిస్టర్లను క్రమ పద్ధతిలో ఉండేలా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వారంలో ఐదు రోజులు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం గ్రామాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్డు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తూ శ్రమదానం చేయటం, ఖాళీ ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటడం, మంగళవారం తడి పొడి వ్యర్థాలను వేరు చేయటం పై అవగాహన కల్పించడం, పంచాయతీల ఆధ్వర్యంలో సేకరిస్తున్న చెత్తను మంగళవారం, శుక్రవారం తడి చెత్త మిగిలిన ఐదు రోజులు పొడి చెత్త సేకరణ పై అవగాహన కల్పిస్తూ, డంపింగ్ షెడ్యూల్లో తయారు చేస్తున్న సేంద్రియ ఎరువుల తయారీ అనంతరం విక్రయాలు నిర్వహిస్తామన్నారు. ఎస్ హెచ్ జి మహిళలతో మాట్లాడి ఎవరింట్లో వాళ్ళు డ్రై బ్యాగ్ – వెట్ బాస్కెట్ అంశంతో అందరికీ తెలిసే విధంగా పెద్ద ఎత్తున అవగాహన కల్పించి ఎస్ఎస్సి గ్రూప్ మహిళలు వారికి వారే బ్యాగులను కుట్టుకొని వాడుకోవాలని సూచించారు. బుధవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు శుభ్రం శుభ్రం చేసుకుని కార్యాలయం లో ఉన్న రిజిస్టర్లు సక్రమంగా ఉంచుకోవడం కుర్చీలు టేబుల్స్ కంప్యూటర్లను శుభ్రం చేసుకోవడం సంబంధిత కార్యాలయ ఆవరణంలో



పిచ్చి మొక్కల తొలగించడం మురుగుదొడ్లు శుభ్రం చేసుకోవడం నీటి సౌకర్యం ఉండే విధంగా చూసుకోవడం నీటి నిలవలు ఉన్నచోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం, కార్యాలయాల్లో శ్రమదానం చేసి మునగ, చింత, కరివేపాకు, పనస, ఉసిరి, వెలగా, జామ, దానిమ్మ వంటి మొక్కలు నాటాలన్నారు. గురువారం ద్రవ వ్యర్థాలు నిర్వహణ, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మాణం, గ్రామాల్లో ఉన్న మురికి కాలువలు శుభ్రం చేయుట, మురికి కాలవల చివర ఇంకుడు గుంతలు నిర్మించాలి. శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలతో పాటు, ఓడిఎఫ్ ప్లస్ కార్యక్రమాలు, టాయిలెట్స్ మరమ్మతులు సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయుట, టాయిలెట్ వినియోగం అనంతరం చేతులు శుభ్రం చేసుకోనుట, పరిసర పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు అంగన్వాడి బిల్డింగ్, గోడలపై రెడ్ పెయింట్ తో స్వచ్ఛభారత్ ,స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సంబంధించిన వర్లి ఆర్ట్ చిత్రాలు, అవగాహన కల్పించే అంశాలను వేయిస్తామని తెలిపారు. వారంలో ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో గ్రామాల్లో ఉన్న ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

# మడిమ తిప్పని మహానాయకుడు అమరజీవి యార్లగడ్డ శ్రీరాములు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –**




నమ్మిన సిద్ధాంతం కోసం మడమి తిప్పని మహానాయకుడు, విప్లవ నాయకుడు యార్లగడ్డ శ్రీరాములు అని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సుంకిపాక ధర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో అమరజీవి యార్లగడ్డ శ్రీరాములు 32వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన తుది శ్వాస వరకు పోరాడిన విప్లవ జ్యోతి యార్లగడ్డ శ్రీరాములని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ శ్రీరాములు తనయుడు యార్లగడ్డ ఈశ్వరరావు, వెలిచేటి ఉమాకాంత్, తంగెళ్ళముడి శివకృష్ణ, యార్లగడ్డ మణికంఠ, బత్తుల సాయి, షేక్ జాన్ బి, నక్క నాగమణి, ఈశ్వరి, గాజుబోయిన కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత దొండపాటి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**–ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రేడ్ పంపిణీ చేసిన అభిమానులు**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –**

కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు,యూత్ ఐకాన్ దొండపాటి శ్రీనివాసరావు (వాసు)జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలొ ఘనంగా నిర్వహించారు. జూలూరుపాడు మండల యువ నాయకుల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వాసు అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కత్తిరి ంచారు. బాణాసంచా కాల్చి



సంబరాలు జరుపుకు న్నారు. అనంతరం ఆసుపత్రుల్లోని రోగులకు పంపిణీ చేసారు. జూలూరుపాడు మండల ప్రజలకు, యువకులకు నిత్యం అందుబాటులో ఉంటూ ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి వారి కష్టాలను వాసు తీరుస్తారని, ఆపదలో ఉన్న బాధితులకు వాసు అనేక సందర్భాల్లో విద్యా, వైద్యం కొరకు ఆర్థిక చేయూతనందించారని యువకులు పేర్కొ న్నారు.తమకు అన్నివేళ లా వెన్నంటి ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాస రావు (వాసు) పుట్టినరోజు వేడుకలను జరుపు కోవడం సంతోషకర విషయమని యువత తెలిపారు. ఈ కార్యక్రమంలొ కల్లోజి దినేష్, సముద్రాల పవన్ కుమార్, సంపత్, రాజ్ కుమార్, ఉదయ్, బాలకృష్ణ, సాయి, మధు, ప్రవీణ్, వంశీ ,మౌళి, బన్ను, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం....

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం మాస శివరాత్రి నీ పురస్కరిం చుకొని శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరు సత్యనారాయణ శర్మ భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా శివపార్వల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. మాస శివరాత్రి పురస్కరించుకొని స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేయేక పూజలు, అభిషేకాలు, పంచామృత అభిషేకం నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు ఆలయ పాలక మండలి చైర్మన్ మల్లెల నరసింహారావు, డిప్యూటీ చైర్మన్ గుజ్జా పూర్ణచంద్రరావు మహా ప్రసాద వితరణ చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలో ప్రతి సో వితరణ నారాయణ సేవ (మహా అన్నదాన) వితరణ, పౌర్ణమి రోజు చండీ హోమం, మాస శివరాత్రి రోజు శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు ముందుగ వారి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఏవైనా వివరాల కొరకు. 9959108107ను సంప్రదించాలన్నారు.

# 24న వైరాలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా మహాసభ

## జిల్లా జర్నలిస్టులంతా తరలి రావాలి, –ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ విజ్ఞప్తి




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యుజె–ఐజెయు) జిల్లా మహాసభలు ఈనెల 24న ఉదయం 10.30 గంటలకు వైరా పట్టణంలో జరుగుతున్నాయని ఈ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత్రికేయులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామా పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాస్, కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మహాసభకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్ ,రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తోపాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపిలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్, టియుడబ్ల్యుజె (ఐజెయు ) రాష్ట్ర అధ్యక్షులు వీరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ ఇతర జాతీయ,రాష్ట్ర నాయకులు. హాజరు కానున్నట్లు తెలిపారు. వైరాలో శభరి గార్డెన్లో మహా సభ జరుగుతుందని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసం పోరాడుతున్న ఐజెయు మహాసభల్లో జర్నలిస్టులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 1 మరణించిన కానిస్టేబుల్ బి. కృష్ణ కుటుంబ సభ్యులకు 8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయల) భద్రత ఎక్స్గ్రేసియా చెక్కు ను బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# పండితాపురంలో విషాదఛాయలు

**- పెద్దలకు భయపడి ప్రాణాలు తీసుకున్న ప్రేమ జంట.**
**- నిన్న సాయంత్రం ఇంట్లో ఉరివేసుకున్న హారిక.**
**- ప్రేయసి మృతిని తట్టుకోలేక**
**-చెట్టుకు ఉరి వేసుకున్న శ్రీకాంత్.**




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**
కామేపల్లి మండలం పండితాపురం లో మంగళవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. యువతి, యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. ఇరు పొరుగు ఇళ్లలో ఉంటున్న బండి హారిక (20), శ్రీకా ంత్ (24) ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్ప డ్డారు. వీరి మృతికి ప్రేమ వ్యవహారమే కారణమని స్థానికులు అనుమానిస్తున్నారు. కులాలు వేరు కావడంతో ప్రేమ పెళ్లికి పెద్దలు ఒప్పుకోలేదని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది.

# అవులూరి వెంకటరెడ్డికి నివాళులర్పించిన దండి సురేష్....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి అవులూరి రామిరెడ్డి తండ్రి అవులూరి వెంకటరెడ్డి దశదినఖర్మ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు తాటి వెంకటేశ్వర్లు పావులూరి మల్లిఖర్జునరావుజిల్లా నాయకులు యేసు సింగారపు సత్యనారాయణ సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సహాయ కార్యదర్శి అబ్బురి మహేష్ మండల నాయకులు వెంకటనరసయ్య ఏమిరెడ్డి సీతారాంరెడ్డి తాళ్లూరి యాదగిరి కొత్తపల్లి రమేష్ జానికిరాములు షేక్ దస్తగిరి గోనుగుంట్ల వెంకన్న మట్టా రవి రాంబాబు తదితరులు ఉన్నారు

# రాష్ట్ర మంత్రి పొంగులేటి ని కలిసి పలు సమస్యలపై విన్నవించిన

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
హైదరాబాద్ లోని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసిన పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు,ముఠాపురం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బెల్లం వాసు లు కలిశారు. ఈసందర్భంగా ముఠాపురం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి కి విన్నవించారు. గ్రామంలో ఇంకా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని కోరారు. దానితో పాటు గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని మంత్రిని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చూడాలని మంత్రికి వారు విన్నవించారు. అనంతరం మంత్రి నీ ఘనంగా సన్మానించారు.

# బిజెపిది ద్వంద వైఖిరి

**- చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదో షెడ్యూల్లో పెట్టించండి**
**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు**




**కల్లూరు జులై23(సూర్య న్యూస్):**
ఎస్థానిక సత్తుపల్లి పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మరియు కల్లూరు పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మాట్లాడుతూ42 శాతం బీసీ రిజర్వేషన్ విషయంలో బీజేపీ ది దొంగ వైఖరి అని ,వారికి నిజంగా బీసీల పట్ల ప్రేమ ఉంటే బీసీ బిల్లును 9 వ షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ఒకవైపు బీసీ ముఖ్యమంత్రి చేస్తామని చెబుతూనే మరోవైపు బీసీలకు వ్యతిరేకంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారని ఇలా అయితే రాబోయే ఎన్నికల్లో బిజెపికి బీసీ సమాజం గట్టిగా బుద్ధి చెబుతుందని హెచ్చరించారు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చటానికి ఇతర రాష్ట్రాల అభిప్రాయాలు అవసరం లేదని తమిళనాడులో రిజర్వేషన్ సమయంలో కూడా అలా జరగలేదని గుర్తు చేశారు ముస్లింలను బూచిగా చూపించి మత రాజకీయాలకు తెర లేపే ప్రయత్నం బీజేపీ చేస్తుందని, దీన్ని బిజెపిలో ఉన్నటువంటి బీసీ సోదరులు కూడా గమనించాలని, లేనిపక్షంలో బీసీ జాతికి మీరు ద్రోహం చేసిన వాళ్ళు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల్లి శ్రీను జిల్లా కార్యదర్శి బూడిద రామకృష్ణ సత్తుపల్లి మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరరావు గౌడ్ బీసీ సంఘం యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు సాదు సత్యనారాయణ శీలం వెంకటనారాయణ రామారావు,కల్లూరు మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ ,ప్రధాన కార్యదర్శి వెంకటాచారి ,కల్లూరు పట్టణ అధ్యక్షులు బయ్యారపు నరేంద్ర ,ఎనుముల రాము, మండల సుబ్బారావు ,తిప్పారెడ్డి రామ నరసింహారావు,సీతారాములు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని

**-డి.వై.ఎఫ్.ఐ చింతకాని మండల కార్యదర్శి గడ్డం విజయ్**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని పెండింగ్లో ఉన్న 8158 కోట్ల స్కాలర్షిప్స్ రియంబర్స్ మెన్షన్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ చింతకాని మండల అధ్యక్షులు గడ్డం విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని, గురుకులాలకు జనరల్ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను లెక్చరర్ పోస్టులను ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని పలు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ బంద్ విజయవంతం కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు విద్యావేత్తలు మేధావులు విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించి బంద్ ను జయప్రదం చేయాలని అదేవిధంగా బంద్ సందర్భంగా నిర్వహించే ర్యాలీలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని నిద్రపోతున్నటువంటి ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించే విధంగా చేయాలని కోరారూ. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈ రోజు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త స్కూల్స్, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నాం. ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి.వై.ఎఫ్.ఐ నాయకులు భయ్యా బాలాజీ , దేశబోయిన ఉపేందర్, వేల్పుల నరేష్. వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బిజెపి సత్తా చాటుదాం......

**-మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు.....**



**చింతకాని సూర్య మెజర్ న్యూస్:**
త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ యొక్క సత్తా చూపిస్తామని పార్టీ మండల అధ్యక్షులు కొండ గోపి అన్నారు. సర్పంచుల ఎన్నికలకు శ్రేణులను సమాయత్తం చేసే విధంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సూచన మేరకు చింతకాని మండల కార్యశాల చింతకాని పార్టీ కార్యాలయాన్ని స్థానిక మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండ గోపి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మండలంలోని జడ్పిటిసి ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తుందని మెజారిటీ స్థానాల్లో విజయం సాధిస్తామని అన్నారు. రాబోయే ఎన్నికల్లోనైనా పార్టీ విజయంక మోగేలా ప్రతి కార్యకర్త కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందడపు సుబ్బారావు వచ్చారు. మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిలు గోదా మంగయ్య ఇమ్మడి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు ఆలస్యం వరప్రసాద్, ఉపాధ్యక్షులు చింతల కృష్ణ, కోరిపెల్లి శ్రీను, కుందం అనంతరెడ్డి, కొండ వెంకన్న, కోట సికిందర్, చెన్నూరి నాగచారి, పోట్ల శ్రీను,కనకపుడి నాగయ్య, మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి, బూత్ అధ్యక్షులు పులి ప్రవీణ్ గోదాప్రసాద్, కొరిపల్లి శేషు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృత దేహానికి అంత్య క్రియలు నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం రైల్వే స్టేషన్లో 75 సంవత్సరాల వృద్ధుడు రెండవ ప్లాట్ ఫామ్ మీద మృతి చెంది ఉండగా ఖమ్మం రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపర్చారు. మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ శవంగా భావించిన రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా స్పందించిన అన్నం ఫౌండేషన్ ప్రభుత్వ వైద్యశాల మార్చరికి చేరుకునీ రైల్వే పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని నగరంలోని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దహన సంస్కారం నిర్వహించారు.



# దేవాలయం భూములు వేలంపాట ఖరారు

-13 ఎకరాల 25 కుంటలకు వేలం ఖరారు

-ఒక సంవత్సరంనకు 2,41,000 రూపాయల వేలంపాట ఖరారు

-పాలకవర్గం చైర్మన్ మన్నె రవి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

శ్రీ రాజగోపాలస్వామి దేవస్థానం భూముల వేలం పాటలో మూడు సంవత్సరాలు వేలం పాఠం నిర్వహించారు.భూముల కౌలుకు సంబంధించి...మూడు సార్లు వేలం పాట నిర్వహించారు..కానీ భూములు ఆక్రమణకు గురించి రైతులు నిలదీశారు.రైతుల నిరసన తో వాయిదా పద్దాయి...బుధవారం నాలుగోసారి నిర్వహించారు.పాలకవర్గం చైర్మన్ మన్నె రవి చొరవ తీసుకుని...హద్దులు త్వరలోనే ఏర్పాటు చెపిస్తను అని హామీ ఇచ్చారు.దీంతో రైతులు అంగీకరించారు.వేలంపాట ఒక సంవత్సరంనకు 2,41,000 రూపాయల వేలంపాట ఖరారు చేసారు.



వేలం లో ఉప్పలయ్య అనే రైతు దక్కించుకున్నారు. మొత్తం పొలం 13 ఎకరాల 25 కుంటలకు వేలం ఖరారు చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మన్నె రవి ఈవో కాముని శ్రీకాంత్ పూజారి రాము డైరెక్టర్లు గుండెపొంగు శ్రీను, మణెమ్మ, కైలాస గోపి, పి.సాలయ్య,చట్టు శ్రీను, సురేష్ రైతులు పాల్గొన్నారు.

## విజయవంతమైన జాబ్ మేళా

-క్రమశిక్షణ,నైపుణ్యత ఉంటే ఉద్యోగం పొందటం సులువు

-వేల్పుల విజేత

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఖమ్మం నగరంలోని దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా సమర్థనం ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజేత మాట్లాడుతూ,క్రమశిక్షణ నైపుణ్యత కలిగి ఉంటే ఉద్యోగంలో రాణించవచ్చని ఈ జాబ్ మేళాలో ఎక్కువగా మహిళలు హాజరు కావడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ రోజుల్లో ఉపాధిని పొందేందుకు చాలా శిక్షణ మార్గాలు ఉన్నాయని తద్వారా నైపుణ్యత పెంచుకొని ఉపాధి పొందేందుకు కృషి చేయాలని




అన్నారు. క్రమశిక్షణ పట్టుదల ఉంటే ప్రైవేట్ రంగంలో సైతం ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ప్రతిభతో ఉద్యోగం పొందాలని ఆకాంక్షించారు. జాబ్ మేళా నిర్వాహకులను అభినందించారు. 30 కంపెనీ లు పాల్గొన్న ఈ జాబ్ మేళా నందు 250 పైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమర్థనం రిపోర్టింగ్ ఆఫీసర్ సెంథిల్, తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ నలువు శ్రావణ్ కుమార్, దరిపల్లి విద్యాసంస్థల అధినేత ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కోడిరెక్క ఉమా శంకర్ వివిధ కంపెనీల హెచ్.ఆర్ లు పాల్గొన్నారు.

## ప్రాణాలు హరిస్తున్న గడ్డి మందుపై నిషేధం విధించాలి

- తెలంగాణ రాష్ట్రంలో క్షణికావేశంలో పారాక్వాట్ తాగి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోంది
- లోక్ సభలో 377 నిబంధన కింద ప్రస్తావించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి



ఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో పంటల సాగులో కలుపు నివారణకు వినియో గించే అత్యంత విషపూరితమైన పారాక్వాట్ అనే గడ్డి మందును క్షణికావేశంలో తాగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని.. కేంద్ర ప్రభుత్వం దీనిని నిషేధించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామస హాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. బుధవారం 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. వైద్య చికిత్సల్లో విరుగుడు లేక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రాణాలు కోల్పోతున్న రైతులు, వ్యవసాయ కూలీలు, యువకుల సంఖ్య ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**60కి పైగా దేశాల్లో నిషేధం**

పారాక్వాట్ పై 60 కి పైగా దేశాలు నిషేధం విధించాయని తెలిపారు. దీని వినియోగంతో పర్యావరణానికి కూడా ముప్పు పొంచి ఉందని, గోధుమలు, పప్పు ధాన్యాలు వంటి ప్రధాన పంటల్లో ఈ గడ్డి మందు అవశేషాలు గుర్తించారని, ప్రజల ఆరోగ్యానికి కూడా హాని పొంచి ఉందని పేర్కొన్నారు.

పారాక్వాట్ కు ప్రత్యామ్నాయ మందును అందుబాటులోకి తెచ్చి.. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని..ఈ సందర్భంగా కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాను కోరారు. గడ్డి మందు నిషేధంపై కేంద్రం తీసుకునే నిర్ణయాత్మక చర్య మన వ్యవసాయాన్ని, సమాజ గౌరవాన్ని నిలబెడతాయని ఎంపీ రఘురాం రెడ్డి సూచించారు.

## రసవత్తరంగా కొనసాగిన బోనకల్ చేపల చెరువు వేలం

- పాట పైకం చెల్లించకపోవడంతో వేలంను రద్దు చేసిన మత్స్యశాఖ అధికారులు



బోనకల్, సూర్య( మేజర్ న్యూస్):

మండల కేంద్రంలోని బోనకల్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో బుధవారం గ్రామంలోని ఊర చెరువు చేపల వేలం పాటను మత్స్యశాఖ, పంచాయతీ అధికారులు సమన్వయంతో నిర్వహించారు. మత్స్య శాఖ అధికారి ప్రభుత్వ పాటగా రూ.30 వేల నుండి ప్రారంభించగా డిపాజిటర్లు 2 లక్షల రూపాయల వరకు వేలం పాటను ముందుకు తీసుకు వెళ్లారు. ఈ వేలం పాటలో సుమారు 11 మంది డిపాజిట్ దారులు పాల్గొనగా గ్రామానికి చెందిన తోటపల్లి గోపి రూ.2 లక్షలకు పాటను దక్కించుకున్నాడు. చెరువు వేలం పాటకు సంబందించిన పైకం అనుకున్న సమయంలో తోటపల్లి గోపి చెల్లించకపోవడంతో వేలం పాటను తర్వాత రెండో పాటదారుడు అయిన బానోతు మురళికి వేలం పాట పైకం కట్టే అవకాశం ఇచ్చిన అతను కట్టడానికి ఆసక్తి చూపక పోవడంతో చివరి నిమిషంలో చేపల చెరువు వేలం పాటను మత్స్య శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శి కోలా ధనలక్ష్మి సమక్షంలో రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలో మరల చేపల చెరువు వేలం పాటను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు రాజేష్, భాను ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కోలా ధనలక్ష్మి నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఇండ్ల సమాచారం తెలియటం లేదు, సమావేశంలో పలు సమస్యలు లేవనెత్తిన కార్పొరేటరు

సూర్య ప్రతినిధి ఖమ్మం.







ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం బుధవారం నిర్వహించబడింది. ఈ సమావేశంలో నగర అభివృద్ధికి సంబంధించి ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల సమాచారం తమకు తెలియటం లేదని కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరావు బిక్కసాని ప్రశాంత లక్ష్మి తదితర కార్పొరేటర్లుసమావేశం దృష్టికి తీసుకురాగా మేయర్ దీనిపై సమాధానమిచ్చారు. ఖమ్మం నగర పరిధిలో అభివృద్ధిని మెచ్చుకు ంటూనే, పలు సమస్యలను కార్పొరేటర్లు ప్రస్తావించారు , వాటికి తగిన పరిష్కార మార్గాలను మేయర్ , కమిషనర్ అభిషేక్ అగస్త్య అధికా రులతో కలిసి సమీక్షించారు.సమీక్షలో భాగంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్, వీధి దీపాలు వంటి కీలక అంశాలపై చర్చించడంతో పాటు వాటి అమలుకు కార్యాచరణ ప్రణాళి కను రూపొందించారు. సభ్యుల సూచనలతో కలిపి మెరుగైన పాలన కోసం తగిన నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు, అధికారులు సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## మండల జన్నమ్మకు పలువురి నివాళి






ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

అనారోగ్యంతో మృతిచెందిన మండల జన్నమ్మకు పలువురు నివాళులర్పించారు. మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన మండల యాదగిరి భార్య జన్నమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తోంది. వైద్యం నిమిత్తం మంగళవారం అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో సూర్యాపేట వద్ద మృతిచెందింది. అక్కడి నుంచి రాత్రి 9 గంటలకు స్వగ్రామం చింతపల్లికి తీసుకువచ్చారు. బుధవారం ఉదయం విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్, మదులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యం చిన్న క్రిష్ణారావు, జిల్లా నాయకుడు తోట వీరభద్రం, తెలంగాణ గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కం లింగయ్యగౌడ్, బీఆర్ఎస్ నాయకులు ముత్యం పెద్ద క్రిష్ణారావు, కొత్తపల్లి రాంబాబు మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో తెలంగాణ గౌడ సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వంశీ, జిల్లా కార్యవర్గ సభ్యుడు సూదగాని యల్లయ్య, మండల కార్యదర్శి హనుమంతరావు, మండల యూత్ అధ్యక్షుడు ఏడుకొండలు, సైదులు, నరేష్, మాజీ సర్పంచ్ తోట జగన్, తోట చిన్న అప్పయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

# విద్యా సంస్థల బంద్ సంపూర్ణం

**-పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని విడుదల చేయాలి,-కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి, -విద్యార్థులు బడిబాట పట్టాలంటే సమస్యలే పరిష్కారమే మార్గం,-వామ పక్ష విద్యార్థి సంఘాలు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




ప్రభుత్వ విద్య మసకబారుతుందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని,ఒకప్పుడు వందలాది మంది విద్యార్థులతో ఒక వెలుగు వెలిగిన ప్రభుత్వ పాఠశాలలు నేడు వెలవెలబోతున్నాయని, విద్యార్థులు బడిబాట పట్టాలంటే సమస్యల పరిష్కారమే మార్గమని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక ఖమ్మం బుధవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల చేపట్టిన బంద్ లో భాగంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ సంపూర్ణం. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మౌలిక వసతులు కల్పన లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వ విద్య నిర్వీర్యం అయితే విద్యార్థు లు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఉపాధ్యాయులపై ఉందన్నారు. గత పదేళ్లుగా ఉపాధ్యాయుల నియామకాలు లేకపోవడం, ప్రైవేట్ విద్యాసంస్థలను నియంత్రించకపోవడంతో ప్రభుత్వ పాఠశాల కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాల కళాశాల విద్యార్థులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి, ఉపాధ్యాయ లెక్చరర్స్ నియామకాలు చేపట్టాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై దృష్టి సారించి ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలని అయన అన్నారు.గత ప్రభుత్వం ఏదైతే విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాల్ని అనుసరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల విద్య రంగానికి ఒరిగిందేమీ లేదని ఆయన విమర్శించారు ప్రభుత్వం కొలువుదీరి 2 సంవత్సరాలు కావస్తున్నప్పటికి కనీసం విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం అంత్యంత బాధాకరమని వారు అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం , ప్రభుత్వ విద్య రంగంపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలను కళాశాలను ఆధునికరించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. నూతన జాతీయ విద్య విధానానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు శిథిలావస్థకు చేరుకున్న భవనాలు స్థానంలో సొంత భవనాలు నిర్మించి గురుకుల సంక్షేమ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారుప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వం డిమాండ్ చేశారురాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో వివిధ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రాష్ట్రవ్యాప్తంగా 8150 వేల కోట్ల పెండింగ్ బకాయలను తక్షణ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు..లేనియెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని వారి హెచ్చరించారు ఈ బంద్ కు సహకరించిన విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులకు మేధావులకు ప్రజాతంత్ర వాదులకు ప్రజలకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మధు మనోజు గోపి వినోద్ శ్రీనాథ్ లోకేష్ వీరేందర్ అంజలి సింధు. సందీప్ మహేష్ అనిల్ యశ్వంత్ లక్ష్మీనారాయణ అజయ్ వివేక్ అజయ్ తదితరులు పాల్గొన్నారు...

# రైల్వే అండర్ బ్రిడ్జి నీటి ప్రవాహం వ్యవసాధికారి కారు

**-రైతుల సాయంతో ఏవోకు తప్పిన ప్రమాదం సోనీజి,హహజి**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్...**

సింగరేణి(కారేపల్లి 23)మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్ కుమార్ బుధవారం నీటి ప్రవాహంలో చిక్కుకోని ప్రమాదం నుంచి బయటపడ్డారు. గాదెపాడు రైల్వే అండర్ బ్రిడ్జ్ లో వర్షాలకు నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. వ్యవసాయ పంటలను పరిశీలన, ఎరువుల దుకాణాల తనిఖీకి కారేపల్లి మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్కుమార్ చీమలపాడు ప్రాంతానికి వెళ్లటానికి బస్వాపురం, చర్లపల్లి మీదిగా వెళ్తున్నాడు. గాదెపాడు సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జ్ లో నీరు ప్రవహిస్తుండగా ఆ నీటి ఉధృతిని అంచనా వేయకుండా తక్కువగా వస్తున్నాని తలంచిన ఏవో బ్రిడ్జ్ నీటిలో నుండి కారును తీసుకవెళ్ళక నీటి ఉధృతికి కారు అగి నీటిలో చిక్కుకుంది. నీరు 5 మీటర్లు ప్రవహిస్తుండటంతో కారు ఎటు వెళ్లలేని పరిస్థితి వచ్చింది. ప్రమాదాన్ని పసిగట్టిన చుట్టుపక్కల రైతులు కారు వద్దకు వెళ్ళి అతి కష్టం మీద కారు డోర్ తీసి ఏవోను రక్షించారు. దీంతో పెద్దప్రమాదం తప్పింది.ఏవో కారును తాళ్లు కట్టి బయటకు లాగారు.

# కారేపల్లి విద్యాసంస్థల బంద్ విజయవంతం

**-విద్యకు బడ్జెట్లో పెరగని నిధులు**




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్...**

సిం(కారేపల్లి జూలై 23) మండలంలోని విద్యా సమస్య లపై బుధవారం విద్యార్థి సంఘాల జేఏసీ ఇచ్చిన విద్యాసంస్థల బంద్ కారేపల్లిలో విజయ వంతమైంది. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు బంద్ జరిగింది. విద్యార్థి సంఘాల నాయకులు విద్యాసంస్థలను బంద్ చేయించారు. కారేపల్లి మోడల్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎస్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు చిలుముల భరత్, ఆదెర్ల వినయ్ లు మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యకు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ రంగ విద్యను రక్షించుకోవాలని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు కిరణ్, సంపత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**యూఎస్పీసీ డిమాండ్**



**సింగరేణి సూర్య మేజర్ న్యూ**

కారేపల్లి: విద్యారంగంలో ఏళ్ల తరబడి పెరుక పోయిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న జీవో నెం. 25 సవరింరించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్దించాలని వినతిలో కోరారు. ఈసందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ పీఆర్సీ గడువుతీరిని దానిపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పదవీ విరమణ ఉపాధ్యాయుల బెనిఫిట్స్, పెండిరగ్ లో ఉన్న డిఏ ల విడుదల చేయాలని పీఆర్సీ రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 317 కారణంగా చాలా మంది స్థానికత కోల్పోయారని వారికి న్యాయం చేయాలన్నారు. అన్ని రకాల పెండిరగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యూఎస్పీసీ నాయకులు బానోత్ రాందాస్, కేవీ కృష్ణారావు, బానోత్ మంగీలాల్, ఎం.హరీష్, బీ.శ్రీనివాసరావు, అజ్మీర బన్సీలాల్, అజ్మీర వీరునాయక్, నాగలక్ష్మి, ఫణికుమార్, రామకృష్ణ, అజ్మీర దారు, చిట్టిబాబు, రాంబాబు, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి... పేదలకు పెన్నిధి

**-జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు 'పైడిపల్లి'**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు బుధవారం ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ క్లస్టర్ ఇంచార్జ్ యర్రం శెట్టి సుబ్బారావు, శివాలయం చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు మరీదు శ్రీనివాసరావు, తోటపల్లి స్వామి, యార్లగడ్డ కృష్ణయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ లో విద్యాసంస్థల బంద్ విజయవంతం




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలల గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ ఇప్పటివరకు విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం శోచ నీయమని ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ ఇండ్ల సుధాకర్ అన్నారు. ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లోని విద్యార్థులు సమస్యలను పరిష్క రించక పోవడం చాలా బాధాకరమైన విష యం అన్నారు. విద్య శాఖలో ఖాళీగా ఉన్న ఉన్నతాధికారుల పోస్టులతో పాటు ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయాలని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాలని, పెండింగ్లో ఉన్న మిస్ కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ఇండ్ల సంతోష్ మాతంగి అజయ్, ఇండ్ల నవీన్, సైదా కిరణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని తాజాగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థులకు అందేలా పటిష్ట చర్యలు.....



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-జిల్లా అధికారులు ప్రత్యేక అధికారులుగా నియమించి, వారానికి ఒకసారి సంక్షేమ హాస్టళ్ళ తనిఖీకి ఆదేశాలు**

**-ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లలో భోజన నాణ్యతపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ లలో నాణ్యమైన ఆహారాన్ని తాజాగా విద్యార్థులకు అందేలా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ సంక్షేమ శాఖలచే 122 రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో సుమారు 13 వేల 876 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉచిత విద్యతో పాటు వసతి పొంద ుతున్నారని కలెక్టర్ అన్నారు. ఇందులో బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఎస్సి సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పాఠశాలలు/కళాశాలలు నిర్వహించబడుతున్నాయన్నారు. ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పకడ్బందీ కార్యాచరణ చేశామన్నారు. రోజూ రెండు అల్పాహారాలు, సన్న బియ్యంతో వండిన అన్నంతో కలిపి ఏడు రకాల పదార్థాలు, గుడ్డు, నెలకు ఆరుసార్లు మాంసాహారంలతో విద్యార్థులకు సంపూర్ణ భోజనం అందించేలా ప్రభుత్వం మెనూ అమలు చేస్తుందన్నారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఫుడ్ పాయిజనింగ్ వంటి సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సంక్షేమ హాస్టళ్ళలో భోజనం, వసతి పర్యవేక్షణ కు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా కేటాయించామన్నారు. ప్రత్యేక అధికారులు, వారి పరిధిలోని సంక్షేమ హాస్టల్లలో ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడి ప్రాంగణంలో పాటిస్తున్న పారిశుద్ధ్య చర్యలు, పిల్లలకు వండుతున్న ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యత, త్రాగునీటి సరఫరా, వంట ప్రదేశం పరిసరాలు, కిచెన్ రూమ్ లో పరిశుభ్రత, మెనూ ఎలా పాటిస్తున్నారో వంటి పలు అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తూ అవసరమైన సూచనలు జారీ చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. వారానికి ఒకసారి ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, విద్యార్థులతోనే భోజనం చేసి, భోజనం నాణ్యత, మెరుగైన సదుపాయాల కల్పనకు చేపట్టాల్సిన చర్యలు, సమస్యలపై నివేదిక సమర్పిస్తారన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదివే పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని, బయటి ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లోకి అనుమతించడం లేదని, ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూ ప్రకారం శుచికరమైన, రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఎరువుల ఫిర్యాదుల సెల్ ఏర్పాటు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,-జిల్లాలో ఎరువుల కొరత లేదు.. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**-ఎరువుల సంబంధ ఫిర్యాదులపై టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 9063211298 లకు కాల్ చేయాలి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



జిల్లా కేంద్రం, కలెక్టరేట్ లో ఎరువుల ఫిర్యాదు సెల్ ను ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువులకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు ఉన్న టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 9063211298 లకు కాల్ చేసి, ఫిర్యాదు చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రస్తుత వానాకాలం 2025 సీజన్ కు సంబంధించి జిల్లాలో 3 లక్షల 80 వేల 852 ఎకరాల్లో ప్రధాన పంటలైన వరి, ప్రత్తి, అపరాలు, మొక్కజొన్న సాగులో ఉన్నాయన్నారు. వానాకాలం పంట కాలం మొత్తానికి 41 వేల మెట్రిక్ టన్నుల యూరియా, 26 వేల 464 మెట్రిక్ టన్నుల డిఏపి, 20 వేల 857 మెట్రిక్ టన్నుల ఎంఒపి, 88 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 6 వేల 780 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్పి అవసరమని అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు, ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. రైతులు తమ ఆధార్ కార్డ్ పిఓఎస్ మిషన్ ద్వారా ఎరువులు కొనుగోలు చేయాల న్నారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత ఉన్నట్లు గమనిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయా లన్నారు. కలెక్టరేట్ లో రైతుల సౌకర్యార్థం ఎరువుల ఫిర్యాదు సెల్ టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 90632 11298 లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు కొరకు సెల్ నెం. 8977741771 ని ప్రభుత్వం కేటాయించిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీ నామ శుభాకాంక్షలు

**-యువతకు మార్గదర్శి కేటీఆర్,- మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, యువ నేత, మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని (జూలై 24) పురస్కరించుకొని, బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రాష్ట్ర ప్రజల కోసం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కొరకు, పరిశ్రమలు, ఐటీ రంగం, మున్సిపాలిటీ అభివృద్ధిలో కేటీఆర్ విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రత్యేకంగా ఐటీ రంగంలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన నాయకుడిగా ప్రశంసించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలతో మమేకమై, రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తిగా గుర్తుచేశారు. ఆయన అంకితభావం, కార్యదీక్ష, ప్రజల పట్ల నిబద్ధత ఓ అసాధారణ నాయకుడిని తీర్చిదిద్దిందన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ఆయన అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా కేసీఆర్ కిట్ల పంపిణీ, రక్తదాన శిబిరాలు, మొక్కల నాట్లు, హరితహారం, అన్నదాన కార్యక్రమాలు జరగడాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మరింత బలపడుతుందని ఆశించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యలపై గళమెత్తే ధైర్యమైన నాయకుడిగా ఆయన కనిపిస్తారని పేర్కొన్నారు. సమస్యలపై పరిష్కార దిశగా ఆలోచించగల నైపుణ్యం ఆయనకు ప్రత్యేకత అన్నారు. భవిష్యత్తులో మరిన్ని బాధ్యతలు చేపట్టి, దేశవ్యాప్తంగా తెలంగాణ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. యువతకు మార్గదర్శిగా, మార్గనిర్దేశకుడిగా నిలిచిన నేతగా కేటీఆర్‌ను అభివర్ణించారు. ఆయన చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ఉంటుందని నామ అభిప్రాయపడ్డారు. తండ్రి కేసీఆర్ మార్గంలో తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాయకుడిగా కేటీఆర్ అని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఆయనతోనే ఉంటుందని తెల్పుతూ, కేటీఆర్‌కి దీర్ఘాయుష్, మంచి ఆరోగ్యం, విజయవంతమైన రాజకీయ జీవితంతో ముందుకు సాగాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను అని నామ తెలిపారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**-ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.,- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్ మెంట్, బెస్ట్ అవైలబ్ లు బాకీలాను విడుదల చేయాలి.**

**- విద్యార్థి సంఘాలు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సత్తుపల్లి నియోజకవర్గం లో పి డి ఎస్ యు, ఏ ఐ ఎస్ ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం గా నిర్వహించడం జరిగింది. సత్తుపల్లి కేంద్రం గా ప్రభుత్వం బాలికల జూనియర్ కాలేజీ నుండి జె వీ అర్ డిగ్రీ కాలేజీ వరకు వందలాది మంది విద్యార్థులతో ర్యాలీ నీ నిర్వహించినారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నాగుల్ మీరా ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు మణికంఠలు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల,కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్,బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీచర్స్, లెక్చరర్స్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అమలు చేయాలన్నారు. గురుకులాలకు, ఎస్ఎంఎస్ హాస్టల్లకి సొంత భవనాలు నిర్మించాలన్నారు. అలాగే రాష్ట్ర లో విద్యా శాఖ మంత్రి ని నియమించాలాన్నారు. ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యు జిల్లా నాయకులు పాషా, మనోహర్ ఆనంద్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు శివ, పి డి ఎస్ యు సత్తుపల్లి నాయకులు కార్తీక్, ఈశ్వర్ అఖిల జీవన తదితరులు పాల్గొన్నారు.

# గుర్తిపు సంఘ ప్రతినిధులతో ఏరియా అధికారుల మంత్లీ సమావేశం



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం ఏరియా యాజమాన్యం గుర్తిపు సంఘం ప్రతినిధుల మధ్య ఏరియా స్థాయి నెలవారీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏరియా జియం.వి. కృష్ణయ్య అధ్యక్షత వహించగా వర్కర్స్ యూనియన్ తరపున బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్ పలు కార్మిక సమస్యలను జిఎం దృష్టికి తీసుకువెళ్లగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రామస్వామి, పిఓకేఓసి. గోవింద రావు, జే.కే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, ఏజియం ఐఈడి గిరిధర్ రావు, డీజియం పర్సనల్ అజీర తుకారాం, డీజియం(సివిల్) రవికుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, క్వాలిటీ మేనేజర్ కే.రామదాస్, డాక్టర్ కే.శారద దేవి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి. శ్యాం ప్రసాద్, గుర్తింపు సంఘం తరపున నాయకులు రాజారం, ముస్తఫా, శ్రీనివాస్ రావు, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.


# వైశ్య రాజకీయ రణభేరి పోస్టులను ఆవిష్కరించిన కాచం సత్యనారాయణ గుప్తా



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణంలోని జిఎస్ కన్స్ట్రక్షన్ హాల్లో వైశ్య వికాస వేదిక ఆధ్వ ర్యంలో ఆగస్టు 3వ తేదీన హైదరాబాదులో ని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలని వైశ్యవికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణ గుప్తా అన్నారు. ఈ క్రమంలో వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాచం సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యులకు 30 ఎంపీపీ, 30 జెడ్పిటి సి, కనీస ఒక జడ్పీ చైర్మన్, ఒక మేయర్, 15 మున్సిపల్ చైర్మన్ స్థానాలకు అవకాశం కల్పించాలన్నారు. ఈడబ్ల్యు ఎస్ లో వర్గీకరణ తెచ్చే వరకు వైశ్య వికాస వేదిక పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొదుమూరి దయాకర్, చవ్వ సంతోష్ కుమార్ గిరిధర్ , సంక రవి, సర్వేష్ , మహంకాళి సాయి, పెండ్యాల సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికులను ఆదుకోండి

### టీబీజీకేఎస్ నేత జాఫర్ హుస్సేన్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి సంస్థలో తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎండి జాఫర్ హుస్సేన్ అన్నారు. గడిచిన సంవత్సరం కాలంగా మెడికల్ బోర్డులో హయ్యర్ సెంటర్ కు రిఫరల్ కాబడిన రోగులను అన్ ఫిట్ చేయకపోవడం, విధులకు అనుమతించకపోవడం వలన ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని, వైద్యశాలల్లో బిపి, షుగర్ తో పాటు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. సింగరేణి పరిశ్రమను కాపాడుకోవడానికి కొత్త బొగ్గు గనులు ప్రారంభించడానికి తక్షణమే కార్యచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో అవసరమైన యంత్రాలను తక్షణమే కొనుగోలు చేసి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుకు కృషి చేయాలని అన్నారు. పాత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేయటం వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఉత్పత్తి లక్ష్యసాధనలో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.గత సంవత్సరం సింగరేణి సంస్థ సాధించిన లాభాలను ప్రకటించి వెంటనే వాటా కార్మికులకు చెల్లించాలని కోరారు.

# రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థలు బంద్ విజయవంతం

### పెండింగ్ ఫ్లీజ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు విడుదల చేయాలి : ఏఐఎస్ఎఫ్




**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని తదితర డిమాండ్లతో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం అయింది. దీనిలో భాగంగా బుధవారం పాల్వంచ పట్టణ పరిధిలోని వివిధ విద్యాసంస్థలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకున్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ నిధులు వెంటనే విడుదల చేయాలని, గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలని, మెస్ కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని, విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలని, ప్రైవేట్,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని, విద్యార్థులకు ఆర్ టిసి లో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని, నూతన జాతీయ విద్య విధానం( ఎన్ఈపి 2020) తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని శాంతియుతగా బంద్ నిర్వహించినట్లు తలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పటానికి విద్యార్థి లోకం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ధర్మసోత్ మహేష్, మాతంగి అనిరుద్, జుంజునూరు రాజ్ కమల్, శ్రీకాంత్, మహేష్, రవి, వెంకటేష్, సునీల్, యోగి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే కోరం కనకయ్య

### ఘనంగా ఆర్టీసీ 200కోట్ల జీరో టికెట్ల మైలురాయి సంబరాలు

### ఆర్టీసీ క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కోరం





**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్‌న్యూస్)–** రాష్ట్రప్రభుత్వం మహిళలకు అమలుపరుస్తున్న ఉచిత ప్రయాణంలో తెలంగాణ ఆర్టీసీ మరో మైలురాయి దాటింది. ఇప్పటివరకు ఆర్టీసీ బస్సుల్లో 200 కోట్లమంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంతో బుధవారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మార్క్ తాకిందనీ ఇల్లందు డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీలో రెండొందల కోట్లమంది మహిళల ఉచిత ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా 97 ఆర్టీసీడిపోలు, 341 బస్ స్టేషన్లలో సంబరాలు జరిపారు. ఈ నేపథ్యంలో ఇల్లందు బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన సంబరాల్లో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇల్లందు నుంచి వివిధ ప్రాంతాలకు వృత్తిరీత్యా ప్రతిరోజు ప్రయాణించే మహిళా ప్రయాణికులకు సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం పథకంతో 18నెలల్లో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని చేరుకోవటం సంతోషంగా ఉందనీ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటైన 18నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలుచేసిందన్నారు. మహిళలకు ఉచితబస్సు, మహిళా స్వయంశక్తి రుణాలు, ప్రతిఇంటికి 200 యూనిట్ల ఉచితవిద్యుత్, రైతుభరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లులు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని తెలిపారు. ఖమ్మం నుంచి ఇల్లందుకు రాత్రి 10నుంచి 11గంటల మధ్యలో రెండు సర్వీస్లు పెంచాలని ఆర్టీసీ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఈమేరకు ఆర్టీసీ సిబ్బంది ఎమ్మెల్యే గారిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆర్టీసీ క్రీడల్లో విజేతలైన మహిళలు, విద్యార్థులకు ఎమ్మెల్యే కనకయ్య బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, ఎస్సై శ్రీనివాసరెడ్డి, ఆర్టీసీ ట్రాఫిక్ ఇంచార్జ్ సునీత, గ్యారేజ్ ఇంచార్జ్ ఎన్వి నారాయణ, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, మండలరాము, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఉలింగ సతీష్, కొక్కు నాగేశ్వరరావు, కార్యదర్శి జాఫర్, ఎర్రసంగి వెంకన్న, నిర్మల, ఇందిరా మహిళస్వయం శక్తి మహిళలు, ప్రయాణికులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం



### పెండింగ్లో ఉన్న రూ 8 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

### హాస్టల్ విద్యార్థులకు మేస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి

### టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి

### ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు

**గుండాల, సూర్య(మేజర్‌న్యూస్) –** గుండాల మండల కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఎస్కే నాసిర్, పిడిఎస్‌యు నాయకులు లోకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజీలలో నెలకొన్న సమస్యలతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేసే ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న పిలుపునిచ్చిన విద్యాసంస్థల బందు విజయవంతం అయిందని అన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బకాయి ఉన్న రూ 8 వేలకోట్ల విద్యార్థుల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయి కావున హాస్టల్ విద్యార్థులకు మేస్ చార్జులు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక సదుపాయాలను కల్పించి, ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కొప్పుల పవన్ కళ్యాణ్, ఎస్కే షబ్బీర్, పిడిఎస్‌యూ నాయకులు హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ స్థానాల్లో అభ్యర్థులను పోరులో నిలబెట్టి కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి అభ్యర్థుల విజయంలో తమ వంతు పాత్ర పోషించాలని బిజెపి ఖమ్మం జిల్లా నాయకులు, గుండాల మండల ఇన్చార్జి బిజ్జం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు సోలం సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మెరుగుపడిందన్నారు. ఇప్పటి నుంచే ప్రచారం చేస్తే గెలుపు ఈజీగా ఉంటుందన్నారు. గెలుస్తామా లేదా అనే విషయాన్ని దృష్టిలో నుండి తీసేసి గెలవడానికి సిద్ధంగా ఉన్నామని ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కృష్ణా, నరేష్, రమేష్, అశోక్, రవి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు సీఐగా బాధ్యతలు స్వీకరించిన టి. సురేష్




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా తాటిపాముల సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు టేకులపల్లి సిఐ గా పని చేసిన సురేష్ ఇల్లందులకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడుతూ నేరాలను అదుపు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

## బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాజాపురం గ్రామం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జుబ్బురు రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల పై సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని విభాగాల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు పోటీ చేసి విజయం సాధించాలని తెలిపారు.ప్రతి ఒక్కరు బిజెపి పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. కార్యకర్తలు నాయకులు ఎన్నికల్లో చేయవలసిన కార్యచరణ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రైమరీ భోగి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బాల వెంకటరెడ్డి, ఓబిసి ప్రధాన కార్యదర్శి జటంగి కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు ఈడూరి దేవి బాల కిరణ్ శర్మ, నాయకులు నాగళ్ళ నరసింహారావు,చిన్నం అప్పారావు, మొగిలి రామకృష్ణ, బన్నే శ్రీనివాస్, పోదిలి శ్రీనివాస్, సడియం శివకృష్ణ, పాయం సుధారాణి, బాల సత్యనారాయణ, బత్తుల వెంకట్రావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి



## పెండింగ్లో ఉన్న రూ 8 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

## హాస్టల్ విద్యార్థులకు మేస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి

## ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి వినయ్

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్,ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంధు విజయవంతం రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజీలలో నెలకొన్న సమస్యలతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేసే ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న పిలుపునిచ్చిన విద్యాసంస్థల బందు విజయవంతం అయిందని అన్నారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఎస్కే నసీర్, పిడిఎస్యు నాయకులు లోకేష్, మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.బకాయి ఉన్న రూ 8 వేలకోట్ల విద్యార్థుల స్కాలర్ షిప్ప, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయి కావున హాస్టల్ విద్యార్థులకు మేస్ చా ర్జులు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక సదుపాయాలను కల్పించి, ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆకాశ్, గణేష్ పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం






## విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలి

## విద్యార్థి సంఘాలు

## ఫీజు రియంబర్స్మెంట్,పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చెయ్యాలని డిమాండ్

## స్వఛందంగా బంద్ కు సహకరించిన విద్యాసంస్థలు

**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) –** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది.వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పదిమల పవన్ కుమార్ లు మాట్లాడుతూ నాలుగు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రూ 8వేలు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19నెలలు కావస్తున్నా నేటి వరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యాశాఖకు మంత్రిని కేటాయించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. బంద్ కు విద్యాసంస్థలు స్వచ్చందంగా సహకరించాయి.అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి షేక్ చాంద్ పాషా సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాపలమడుగు హర్ష వర్ధన్, సాయి, తేజ,రామ్ చరణ్, వాసు, ఏఐవైఎఫ్ మండల నాయకులు పవన్ కుమార్, నాగరాజు, సంతోష్, కిరణ్ కుమార్, సురేష్ తదితరుల పాల్గొన్నారు.

# ఆగస్టు 3న వైశ్య రాజకీయ రణభేరి



**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్ ) –** హైదరాబాదులో ఆగస్టు 3వ తేదీన జరిగే వైశ్య రాజకీయ రణభేరి సందర్భంగా మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో ములకలపల్లి మండల ఆర్యవైశ్య సంఘ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వైశ్య వేదిక కమిటీ చైర్మన్ కాచం సత్యనారాయణ, గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై వైశ్య రాజకీయ రణభేరి వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే వైశ్య రాజకీయ రణభేరి కి ములకలపల్లి మండలం నుండి ఆర్యవైశ్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కొదుమూరు దయాకర్ రావు, ములకలపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అత్యం రాంబాబు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ జిల్లా కోశాధికారి బిక్కు మల్ల సుధాకర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పద్దం నరసింహారావు, అద్దంకి రమేష్, ఓబిలి శెట్టి ప్రభాకర్, పుల్లూరు వేణుగోపాల్, కోడుమూరు నాగయ్య, పైడిమరి వెంకన్న, చిరునోముల శ్రీనివాస్, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# రాచూరుపల్లిలో ఘనంగా బోనాలు పండుగ..

## బోనమెత్తిన గ్రామ మహిళలు..





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని రాచరుపల్లి గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా గ్రామ మహిళలు బోనాలు ఎత్తుకొని గ్రామంలో సందడి చేశారు. ఈ సందర్భంగా నృత్యాలు చేస్తూ కనకదుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోయం రాములు, సోయం తిరుపతమ్మ, దేవుడు రాములమ్మ, దేవుడు నరసింహం, వాడే లక్ష్మడు, సున్నం భవాని, సున్నం తిరుపతమ్మ, నారం నాగలక్ష్మి, మొడియం మనసూర్య, సున్నం నాగమణి, సోయం వెంకటేశ్వరరావు, చిట్టెమ్మ, కోరం జమున, సున్నం సుజాత, జారే పాపమ్మ, సోడియం లక్ష్మి, తోట బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల ఫోన్ పట్ల అప్రమత్తంగా ఉండండి...

### సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్,)–** అపరిచిత వ్యక్తుల ఫోన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ సూచించారు. బుధవారం అయినా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ కాల్స్ ద్వారా ప్రభుత్వ అధికారులం అని పేరు చెప్పి డబ్బులు ఇవ్వమని అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అపరిచిత మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## స్థానిక సంస్థలకు సిద్ధం కండి..

### మాలోత్ గాంధీ నాయక్



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని హమాలీ కాలనీలో శ్రీ సాయిరాం ఫంక్షన్ హాల్ లో మండల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలలో గాంధీ నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయాలని ఉన్నారు. ప్రజల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లాలని ప్రజల సమస్యల మీద ఉద్యమ కార్య చరణ రూపొందించి ఉద్యమాలు చేయాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, ప్రత్యామ్నాయం బిజెపిని అని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, నరేంద్రబాబు, గొడుగు శ్రీధర్, నవీన్, గోవింద చారి, రావుల రాము, కవిత, ధనలక్ష్మి, రమాదేవి, అరుణ, కళా, పవన్ కళ్యాణ్, రాజేష్, వినోద్ కుమార్, పాపయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన సర్వ శిక్షా అభియాన్ జెడి వెంకట నరసమ్మ

### చదువులో వెనుకబడిన వారిని గుర్తించి ప్రోత్సహించాలని సూచన



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం సమగ్ర శిక్షా అభియాన్ జాయింట్ డైరెక్టర్ వెంకట నర్సమ్మ ఆకస్మికంగా సందర్శించారు.కేజీబీవీ స్టేట్ కోఆర్డినేటర్ శిరీష తొ కలసి విద్యాలయంలోని స్టోర్ రూమ్,వంట గదులను పరిశీలించారు.అనంతరం విద్యాలయంలోని విద్యార్థులతొ మాట్లాడారు.వారి ప్రతిభ సామర్థ్యాన్ని కనుగొనేందుకు పలు ప్రశ్నలు వేశారు.చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించాలని ఎంఈఓ జుంకీలాల్, ఎస్ ఓ పద్మజ కు సూచించారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందివ్వాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీ వైద్యసేవలపై ప్రత్యేక దృష్టి









**సి హెచ్ సి కి అందుతున్న సౌకర్యాలు**

**రూ 10 కోట్లతో అదనపు భవనం**

**త్వరలోనే మరొక భవనం**

**సిబ్బంది పనితీరు ప్రశంసనీయం**

**సి హెచ్ సి పై స్పెషల్ ఫోకస్ పెట్టిన ఎమ్మెల్యే**

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** సామాజిక ఆరోగ్య కేంద్రానికి అనతి కాలంలోనే మంచి పేరు రావడం అభినందనీయమని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం సి హెచ్ సి లో రూ. 4 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల ధియేటర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ వెంకట్రావు, స్దానికులు, సిబ్బందిని ఉద్దేసించి ప్రసంగించారు. చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంను ఏరియా ఆసుపత్రి స్దాయికి తీసుకు వెల్లేందుకు తన వంతు కృషి చేస్తానని, జిల్లాలో అత్యంత త్వరగా అభివృద్ధి చెందిన వైద్యశాల ఇదేనన్నారు.అనతికాలంలోనే రాష్ట్ర స్దాయిలో ఉత్తమ కాయకల్ప అవార్డుకు ఎంపిక అవడం అత్యంత ఆనందదాయకమన్నారు. పక్కా భవనంతో పాటు మూత్రపిండాల సంబంధిత రోగుల కొరకు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, ఆక్సిజన్ సౌకర్యం, శవ పరీక్ష కోసం శవాగారం ఏర్పాటు,శస్త్ర చికిత్సల కోసం ఆపరేషన్ ధియేటర్ ఏర్పాటుతో పాటు రోగులకు అల్పాహారం, భోజన వసతి కల్పించి మెరుగైన వైద్యసేవలను అందిస్తున్నారని ప్రశంసించారు. వైద్యశాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన డిసిహెచ్ రవిబాబు, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సాయివర్దన్, సిబ్బంది కృషి వల్లే ఇది సాద్యమయిందని ప్రశంసించారు. డాక్టర్ రవిబాబుతో తనకు ఎనలేని అనుభవం ఉందని గుర్తు చేసుకున్నారు. ప్రదాన ఆసుపత్రి భవన నిర్మాణం రూ. 10 కోట్లతో త్వరలో ప్రారంబించి 30 పడకల ఆసుపత్రిగా పూర్తిస్దాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. చర్లతో తనకు 2000 సంవత్సరం నుండి ప్రైవేటు వైద్యశాల ఏర్పాటుతో అనుభందం ఉందని గుర్తుచేసుకున్నారు. ఇంతటి మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో వైద్యులు వైద్యసేవలను అందచేయడం సంతోషకరమని పేర్కొన్నారు. వైద్యశాలను ఏరియా ఆసుపత్రి స్దాయికి తీసుకువెల్లి స్దానికులతో పాటు ఛత్తీస్‌ఘడ్ వాసులకు మెరుగైన వైద్యసేవలను అందచేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ల నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు మెరుగైన వైద్య సేవలను అందచేసేందుకు ప్రాదాన్యతను ఇస్తున్నట్లు వెల్లడించారు. డిసిహెచ్ రవిబాబు అభ్యర్దన మేరకు వైద్యశాలకు కేటాయించిన అన్ని పోస్టులను భర్తీ చేసే విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెల్లి పరిష్కరిస్తామని వెల్లడించారు. డిసిహెచ్ రవిబాబు మాట్లాడుతూ అప్పటి జిల్లా కలెక్టర్ అనుదీప్, ప్రస్తుత జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, ఎం ఎల్ ఏ వెంకట్రావుల సహకారంతో ఆసుపత్రి సేవలను మెరుగు పరుస్తామని అన్నారు. అంతకు ముందు ఎం ఎల్ ఏ వైద్యశాల ఆవరణలో మొక్కలను నాటారు. వైద్యశాల పురోభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైద్యుడు డాక్టర్ సాయివర్దన్, స్టాఫ్ నర్స్ రాజేశ్వరిలను ఎం ఎల్ ఏ, డిసిహెచ్ రవిబాబు లు సన్మానించారు. అంతకుముందు ఐదు మహిళలకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపర్నెంట్, సర్జన్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, డాక్టర్ మల్లేష్ లు ఐదుగురు మహిళలకు ట్యూబెక్టమీ ఆపరేషన్ నిర్వహించారు. ఇకపై ప్రతి వారం కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను నిర్వహించనున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి వైద్యులు రామకృష్ణ, సునీల్, మల్లేష్, రాంప్రసాద్,చర్ల సి హెచ్ సి వైద్యులు జగన్, కాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, టిపిసిసి ప్రదాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాదరావు, కాంగ్రెస్ నాయకులు జవ్వాది రవికుమార్, బండారు రామకృష్ణ, చీమలమర్రి మురళీకృష్ణ, మేడిచర్ల వీరకుమార్, ఆవుల విజయభాస్కరరెడ్డి, పోలిన లంకరాజు పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికులను ఆదుకోండి

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి సంస్థలో తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రి, టీబీజీకేఎస్ ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ప్రతినిధి బృందం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం కు విజ్ఞప్తి చేసింది. సానుకూలంగా స్పందించిన అయన బుధవారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు.ఈ క్రమంలో నాయకులు మాట్లాడారు. గడిచిన సంవత్సరం కాలంగా మెడికల్ బోర్డులో హయ్యర్ సెంటర్ కు రిఫరల్ కాబడిన రోగులను అన్ ఫిట్ చేయకపోవడం, విధులకు అనుమతించకపోవడం వలన ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చైర్మన్ కు వివరించారు. సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని, వైద్యశాలల్లో బిపి, షుగర్ తో పాటు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. సింగరేణి పరిశ్రమను కాపాడుకోవడానికి కొత్త బొగ్గు గనులు ప్రారంభించడానికి తక్షణమే కార్యచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో అవసరమైన యంత్రాలను తక్షణమే కొనుగోలు చేసి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుకు కృషి చేయాలని అన్నారు.పాత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేయటం వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఉత్పత్తి లక్ష్యసాధనలో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.సింగరేణి సంస్థ మునుగడకు అభివృద్ధికి దోహదపడే పలు ఇతర రంగాలపై దృష్టి పెడుతున్నట్లు సింగరేణి సిఎండి వివరించారు. కార్మిక సంక్షేమం యధావిధిగా కొనసాగాలంటే ఉత్పాదకత పెంచుకోవాలని వివరించారు. గత సంవత్సరం సింగరేణి సంస్థ సాధించిన లాభాలను ప్రకటించి వెంటనే వాటా చెల్లించాలని ప్రతిపాదించగా ఆయన గతం కంటే ఎక్కువ లాభాలే వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ నాయక్, పుట్ట మధు, కోరు కంటి చందర్, దుర్గం చిన్నయ్య, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 23, జూలై, 2025

## సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)** -సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్ ) ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కార్పొరేట్ ఏరియాలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, కొత్తగూడెం ఏరియాలో ముఖ్య సంఘటన కార్యదర్శి టి.ఎస్. పవన్ కుమార్ బిఎంఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఎంఎస్ గత 70 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ అనేక సమస్యలను పరిష్కరించి కార్మికులకు మేలు చేసిందని పేర్కొన్నారు. దేశభక్తి గల కార్మిక సంఘంగా “దేశ హితం.. పరిశ్రమ హితం.. కార్మిక హితం” అనే సిద్ధాంతంతో బిఎంఎస్ ముందుకు సాగుతోందన్నారు. పరిశ్రమ, కార్మికులు బలపడితేనే దేశ భవిష్యత్తు సురక్షితమవుతుందని పేర్కొన్నారు.ఈ స్ఫూర్తితో బొగ్గు రంగ పరిశ్రమను ప్రభావితం




చేస్తున్న ఎనిమిది ప్రధాన డిమాండ్లను సాధించేందుకు దేశవ్యాప్తంగా నాలుగు దశల్లో ఈనెల 23 నుంచి సెప్టెంబర్ 17 వరకు కార్యాచరణ ప్రారంభమవుతుందని,ప్రతి గనిలో గేట్ మీట్లు నిర్వహించి కార్మికులకు వివరాలు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జ్యేష్ఠ కార్యకర్తలు లట్టి జగన్మోహన్, టీవీ సూరి, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జీవీ కృష్ణారెడ్డి, కార్యదర్శి ఊట్ల గణేష్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొగిలిపాక రవి, మారేపల్లి శ్రీనివాస్, కార్యదర్శి,నాగ ప్రసాద్, పీవీకే-5 ఫిట్ సెక్రటరీ బి. నాగేశ్వరరావు, జెవీఆర్ ఫిట్ సెక్రటరీ ఉప్పు శ్యాంసుందర్, కిష్టారం మోసీ ఫిట్ సెక్రటరీ ఉదయభాస్కర్, కార్పొరేట్ ఏరియా ఠాగూర్, శ్యామలా ల్, సెంట్రల్ వర్క్‌షాప్ వీర కుమార్, శ్రావణ్, కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ జనరల్ సెక్రటరీ ఇనపనూరి నాగేశ్వరరావు, రాకేష్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ కొత్తగూడెం ఏరియా కార్యదర్శి సంఘం చంద్ర, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**- టేకులపల్లి మండలం లోపాత లచ్చగూడెం గ్రామానికి చెందిన కోరం హనుమంతు రోడ్డు ప్రమాదంలో మరణించగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య వారి నివాసనికి వెళ్లి భౌతికాయానికి నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని , కుటుంబానికి ప్రగాఢ సానుభూతి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, ఉమా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్,కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు మహా లక్ష్మి, నాయకులు దొడ్డ కోటేష్, పాషా, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి... పలువురికి గాయాలు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**- టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల దంతెల తండా చెరువుగట్టు సమీపంలో టేకులపల్లి వెళ్తున్న ఆటోను వెనక నుండి వస్తున్న బొలెరో ట్రాలీ ఆటో ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా, పలువురికి గాయాలైన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది.టేకులపల్లి ఎస్.ఐ.ఏ.రాజేందర్ కథనం ప్రకారం. టేకులపల్లి మండలంలోని పాత లచ్చగూడెం గ్రామానికి చెందిన ,కొమరం హనుమంతు(58 )చింత నగేష్, వేప శ్రీలత, కుంపటి నరేషలు ఆటోలో లచ్చగూడెం నుండి టేకులపల్లి వైపునకు వెళ్తుండగా, దంతాల తండా సమీపంలోని చెరువు గట్టు వద్దఆటోను, వెనుక నుండి వస్తున్న బొలెరో ట్రాలీ ఢీకొంది. ట్రాలీని అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి, ముందు వెళుతున్న ఆటోను ఢీ కొట్టగా, ఆటోలో ప్రయాణిస్తున్న కొమరం హనుమంతు కి తలకు, చేతులకు బలమైన గాయాలు కావడంతో,వేప శ్రీలతకు కుడి కాలికి బలమైన దెబ్బలు తగలగా,వారిని వైద్యం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,పరిస్థితి విషమించడంతో ఖమ్మం పట్టణంలోని మమతా వైద్యశాలలో చికిత్స పొందుతూ కొమరం హనుమంతు బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు కొమరం. వీరభద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నాణ్యతకు నమ్మకానికి కేరాఫ్...ఆటో ప్రో షోరూమ్..

**-ఖమ్మంలో కార్ ఇన్ ఆటో మార్ట్ సంస్థతో శ్రీకారం చుట్టి.. వినియోగదారుల సౌలభ్యం కోసమే అందుబాటులోకి ఆటో ప్రో సేవలు..**

**-వాణిజ్య వ్యాపారాలలో మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా ఖమ్మం సిటీ..,-సంస్థ అధినేతలు అబ్దుల్ అజీమ్, ఆఫ్రోజ్, జహీర్ లను అభినందించిన మంత్రి తుమ్మల..**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వాణిజ్య, వ్యాపారాల రంగాలలో మెట్రో పాలిట నగరాలకు దీటుగా ఖమ్మం సిటీ నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.. బుధవారం ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు ప్రాంతంలో ఆటో ప్రో కార్ యాక్సరీస్ నూతన షో రూమ్ మంత్రి తుమ్మల ప్రారంభించి మాట్లాడారు.. వినియోగదారుడు తన కారు కొనుగోలు చేస్తే గత 15 ఏండ్ల క్రితమే విజయవాడ హైదరాబాదు నగరాలకు వెళ్లి కారు లోపల విడిభాగాలు, యాక్సరీస్ ఇతర ఖరీదైన వస్తువుల కొనుగోలు కోసం పొరుగు రాష్ట్రమైన విజయవాడ, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లేవారని, వినియోగదారుల సౌలభ్యం కోసంకార్ ఇన్ ఆటోమార్ట్ సంస్థల అధినేత మహమ్మద్ అజీమ్ అనేక షోరూం లను స్థాపించి, వందలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా వినియోదారుల ఆర్థిక వ్యయ, సమయభావనలకు చెక్ పెట్టారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు..ఆటో ప్రో సంస్థ, యువర్ కార్.. అవర్ ఫ్యాషన్... అనే ట్యాగ్ లైన్ తో మార్కెట్లోకి నూతన షో రూమ్ ను అందుబాటులోకి తెచ్చిన సంస్థ అధినేతలు అబ్దుల్ అజీమ్, ఆఫ్రోజ్, జహీర్ లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. తొలుత రిబ్బన్ కట్ చేసి షో రూమ్ ను ప్రారంభించగా, షోరూమ్ అధినేతలు మంత్రి తుమ్మలను పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.. అనంతరం షోరూమ్ అధినేత మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ... 2013 నుంచి ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ కాలేజ్ ఎదురుగా తమ షోరూంను ప్రారంభించి సేవలను అందిస్తూ వస్తున్నామని, అప్పటి నుంచి 2023 వరకు ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కాలేజ్ ఎదురుగా మేము షోరూం నిర్వహించామని, కార్ ఇన్ ఆటో మార్ట్ ను ఒక బ్రాండ్ వలె నేటి వరకు వినియోగదారులకు అందుబాటులో ఉన్నామని, విని యోగదారుల సేవల లభ్యతతో తాము తమ బ్రాం చులను విస్తరింప చేసుకోవడం జరిగిందని, అందుకు వినియోగదారులకు కృతజ్ఞతలు తెలుపు తున్నామని ఆయన అన్నారు. ఎస్ ఆర్ అండ్ బిజి ఎన్ ఆర్ ఎదుట ప్రాంతం నుంచి తమ షో రూమ్ ను శ్రీ శ్రీ సర్కిల్ కు మార్చడం జరిగిందని, వినియోగదారులకు సేవ చేయాలని ఆలోచనలతోనే మరల ఖమ్మం బై పాస్ రోడ్ వద్ద చెన్నై షాపింగ్ మాల్ ఎదుట మరో ఆటో ప్రో షో రూమ్ ను మంత్రి తుమ్మల చేత ప్రారంభించుకోవడం సంతోషదాయకమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో ఈ ప్రాంతంతో మాకు ఉన్న అనుబంధాన్ని తిరిగి గుర్తు చేసుకుంటూ.. తమ సేవలంజ్ పునరుద్ధరించాలనే ఆలోచనతో షోరూంను ప్రారంభించామని తెలిపారు.. ముఖ్యంగా ఘట్టయ్య సెంటర్, బ్యాంక్ కాలనీ, వీడియోస్ కాలనీ, రమణగుట్ట, రాపర్తి నగర్ , మామిళ్ళగూడెం, ఏరియా లలో తమకు కస్టమర్ సపోర్ట్ ఉందని, అందుకే ఇదే ప్రాంతంలో మిడిల్ పాయింట్ వలె ఖమ్మం కొత్త బస్టాండ్ సమీపంలో ఈ షో రూమ్ లో ఏర్పాటు శు భపరిణామమని అన్నారు. వినియోగదారుల సపోర్ట్ తోనే వారికి సేవ చేసే భాగ్యం మాకు కలగడం సంతోష దాయకమన్నా రు. ఈకార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్లు కమర్తపు మురళి, ఆలియా షౌకత్ అలీ, రోహిణి, మిక్కిలినేని మంజుల, కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ, రాపర్తి శరత్, ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ పాటిబండ్ల సుదర్శన్, పారుపల్లి నాగేశ్వరరావు, డాక్టర్ పులిపాటి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అశ్రీఫ్, చోటబాబా, ముస్తఫా, నసీమ్, వసీం, తహసీన్ అలీ, అంజద్ అలీ, . మజిత్, ఎం.ఎ. వాహేద్, సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ ఖదీర్, జానిపాషా, తెరాస నేత ఎం డి ఖమర్, గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అధినేత ఇర్షద్, నాసర్ భాయ్, అస్వాన్, ఖదీర్, కాంగ్రెస్ నాయకులు సలీం,జర్నలిస్ట్ అంజద్, ఖైసర్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటానికి బుధవారం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఎర్రుపాలెం మండల పరిధిలో రూ.83.53 కోట్ల 132 / 33 కేవీ.. సబ్ స్టేషన్ మంజూరు చేసిన జీవో కాఫీని విడుదల చేశారు. ఈ సబ్ స్టేషన్ పెద్ద గోపవరం లో, ఉన్న ప్రభుత్వ భూమి లో ఏర్పాటు చేయటానికి త్వరలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తారు. సందర్భంగా మండల ప్రజల హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ ట్రస్ట్ బోర్డు భద్రాచలం చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, మండల సీనియర్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తలపురెడ్డి. నాగిరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జాన్ బాషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు,పంబి సాంబశివరావు,ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు యన్నం పిచ్చిరెడ్డి,గుడేటి బాబురావు, పిల్లి బోస్, మాజీ సర్పంచ్ లు సామినేని హనుమంతరావు, మొగిలి అప్పారావు, మండల నాయకులు పాండురంగారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, నంద్రు బాబురావు, గుర్రాల పుల్లారెడ్డి, దేవరకొండ ఏడుకొండలు,నన్నపనేని రామారావు, దేవరకొండ రవి, జంగా ప్రసాద్ రెడ్డి, దేవరకొండ చిరంజీవి, వేమిరెడ్డి.రామిరెడ్డి, నంద్రు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డాడీ లంబాడి సాధన సమితి రాష్ట్ర కార్యదర్శిగా

**-డుంగ్రోత్ శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
డాడీ లంబాడి హక్కుల సాధన సమితి (డి.ఎ ల్.ఎచ్.ఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఖమ్మం నగరానికి చెందిన డుంగ్రోత్ శేఖర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగింది. ఈఎన్నిక హైదరాబాద్ బంజారాహిల్స్ లోని డాడి లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఎన్నుకు న్నారు. డుంగ్రోత్ శేఖర్ గత అనేక సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో సంఘం కోసం సమాజం కోసం నిస్వార్థంగా పనిచేస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటు తనవంతు సేవ చేస్తున్నందుకు డాడి లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు రుడావత్ రఘు నాయక్ తెలిపారు తనపై నమ్మకం తో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికకు ప్రతి ఒక్కరికి ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షులైన రుడావత్ రఘు నాయక్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని డుంగ్రోత్ శేఖర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మరియు ఖమ్మం జిల్లాలోని లంబాడిల సమస్యలపై శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# కొత్త రుణాలు పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ లు





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని అయ్యావారిగూడెం సహకార సంఘం.,పెద్ద గోపవరం సహకార సంఘంలో రైతులకు మంజూరైన కొత్త రుణాలను డిసిజిబి బ్యాంక్ ఎరుపాలెం ద్వారా రుణాలను సొసైటీ చైర్మన్లు అను మోలు సాంబశివరావు, శీలం అక్కిరెడ్డి మేనేజర్ దివ్య చేతుల మీదుగా బుధవారం కొత్త రుణాలు రైతులకు అందించారు. అయ్యావా రిగూడెం సొసైటీలోరూ. 38 లక్షలు 53 మంది సభ్యులకు, పెద్ద గోపవరం సొసైటీలో రూ.35 లక్షలు 25 మంది రైతులకు అందజ ేశారు. సంఘంలో సభ్యత్వం ఉండి రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన పొదిలి సర్వయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.50 వేలు నగదును కూడా భార్య వెంకట రావమ్మకు అందజేశారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో ఈ రుణాలు రైతులకు ఉపయోగప డతాయని చైర్మన్ అనుమో లు సాంబశివరావు, శీలం అక్కిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, మౌనిక, జానీ,సీఈవో మోహన్ రావు, వీరారెడ్డి ప్రసాదు, రైతులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**-ప్రభుత్వ వైద్యులు వి నవ్యకాంత్ వెల్లడి**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 23 :**
వాతావరణ మార్పులు నీరు నిలవ ఉండటం అపరిశు భ్రత వలన వర్షాకాలంలో డెంగ్యూ చికున్గన్యా,టైఫాయిడ్, మలేరియా కలరా లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు అవ గాహనతో ఉండాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలవ కుండా చూసుకోవాలి దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని ప్లాస్టిక్ బకెట్లు,సీసాలు గ్లాసులు పాత టైర్లు వాడని తొట్టెలు మొదలగు వాటిలో నీరు నిలవకుండా చూసుకోవాలి చిన్న పిల్లలు వృద్ధులు గర్భిణీలు కిడ్నీ,గుండె వ్యాధులు ఉన్నవారు అప్రమత్తం గా ఉండాలి జలుబు,దగ్గు జ్వరం, వొళ్ళు నొప్పులు వాంతులు, విరోచనాలు ఉన్నచో వెంటనే వైద్యులను సంప్రదించాలి ప్రతి మంగళ వారం, శుక్రవారం డ్రై డే చేస్తున్నాం గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాం ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం పంచాయతీ సిబ్బంది తో కలిసి పారిశుధ్య పనులను చేపడుతున్నాం అని వైద్యులు వి నవ్యకాంత్ వెల్లడి చేశారు అన్ని రకాల మందులు పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.